# మేం

సుధామ
నాగినేని భాస్కరరావు



7,100 కు పైగా సహృదయులు
సాహితీ మిత్రులుగా చేరారు.
నవంబర్' 30 లోగా
10,000 సాహితీ మిత్రులకు
సన్నిహితం కావాలని మా ధ్యేయం

డిసెంబరు' 1 నుండి నూతన సాహితీమిత్ర పథకం ప్రారంభమవుతోంది.
వివరాలకు యువభారతిని సంప్రదించండి.

సాహితీమిత్రులు, భారతీ మిత్రులు, భారతీ భూషణులుగా చేరి
యువభారతి సాహిత్యోద్యమ నిర్వహణలోతోడ్పడండి !

Courage is the highest virtue

R. Viswanatha Sastry

8.12.74

Visakhapatnam. 2

రాచకొండ విశ్వనాథశాస్త్రి

8/12

# మోం

కవితా సంకలనం

సుధామ ◆ నాగినేని భాస్కరరావు

ప్రచురణ:

యువభారతి
సాహితీ సాంస్కృతిక సంస్థ
5 కింగ్స్‌వే, సికింద్రాబాదు-3

M Ē M
POETRY ANTHOLOGY
BY SUDHAMA, NAGINENI BHASKARA RAO

COPY RIGHT
YUVABHARATHI
5, KINGSWAY, SECUNDERABAD-500003

యువభారతి

ప్రచురణ : 25
ప్రతులు : 1,000
ప్రథమ ముద్రణ : అక్టోబర్ 6, 1974
ముఖపత్రాలంకరణ : శీలా వీర్రాజు
ముద్రణ : శ్రీనాథ ప్రింటర్స్, కింగ్ కోటి, హైదరాబాదు
ముఖపత్ర ముద్రణ : విస్టాస్ ప్రింటర్స్, హైదరాబాదు
ప్రతులకు:—

యువభారతి

5, కింగ్స్‌వే, సికింద్రాబాద్—500003
లేదా
యువభారతి కార్యాలయం, ఆంధ్రసారస్వత పరిషత్ భవనములు
తిలక్ రోడ్, హైదరాబాదు—500001.

వెల : రు. 5-00

# ప్రస్తావన

భాషలు, వర్ణాలు, జీవిత పద్ధతులు, విశ్వాసాలు విభిన్నంగా వుండడం వల్ల మానవసమాజంలో మనకు కనిపించే వైవిధ్యం – కేవలం బాహిరమైనదే కాని మానవాళినంతటినీ ఏకత్రితం చేయగలిగే అంతస్సూత్రం ఒక్కటే. మానవాత్మ ఒక్కటే. ప్రపంచంలో ఇంతవరకు వెలువడిన సాహిత్యం ఈ యాథార్థ్యానికి సాక్షీభూతంగా ఉంటూన్నది. రకరకాల ఆచారాలతో, అలవాట్లతో, అధికారాలతో విడివిడిగా బ్రతుకుతున్న మనుషులను ఒకే వేదికపైకి తీసుకుని రాగలిగే శక్తి సాహిత్యానికే వుంది. సాహిత్యం ఎంత విరివిగా, ఎంత సులభంగా, ఎంత అందంగా ప్రసరిస్తే మానవులు అంత సమంజసంగా ఒక్కటవుతారు.

సమాజంలో సమన్వయ ధోరణిని పెంపొందించగలిగే శక్తి సాహిత్యానికే ఉన్నదన్న విశ్వాసంతో కడచిన పదకొండేండ్లుగా 'యువభారతి' వివిధ కార్యక్రమాలను రూపొందించి, తనకున్న కొద్దిపాటి వనరులతో సహృదయుల సమాదరభావాన్నే పెట్టుబడిగా సాహిత్యోద్యమాన్ని నిర్వహిస్తున్నది.

యువభారతి సభ్యులలో కవులున్నారు, కథకులున్నారు, విమర్శకులున్నారు, సంఘటనాదక్షులున్నారు, వచఃపాటవం కలిగినవారున్నారు. సునిశిత దృక్పథంతో సామాజిక సమస్యలను పరిశీలించాలనే ఉత్సాహంతో అధ్యయనం చేస్తున్నవారున్నారు. సభ్యులలోని కళాకళికలను వికసింపజేయడానికి ఇంతవరకు వీచికలు, అక్షరాలు, స్వరాలు అనే కవితా సంకలనాలను, ఉదయం అనే కథా సంపుటిని యువభారతి వెలువరించి సహృదయుల కందించ గలిగింది. తన సభ్యుల రచనలను ప్రచురించే సందర్భంలో యువభారతి సభ్యుల నుంచే ఆర్థికమైన వనరులను సంపాదించే పద్ధతిని అనుసరిస్తున్నది. ప్రజలిచ్చిన విరాళాలతో తన సభ్యుల రచనలను అచ్చొత్తించే విధానంపట్ల యువభారతికి విశ్వాసం లేదు. సంస్థ వేదికను తమ ప్రతిభా ప్రదర్శనానికి యువభారతి సభ్యులు వినియోగించుకుని వెలుగులోనికి రావడానికి ప్రయత్నిస్తున్నారు. సంస్థా కార్యక్రమాలకు రూపురేఖలు దిద్ది వాటిని విజయవంతంగా నిర్వహిస్తున్న సభ్యులకు ఆదరం, ప్రోత్సాహం లభించడం అవసరం.

ఆర్థికంగా తాము సహకరించి తమ ప్రచురణను వెలువరించుకోగలిగే అవకాశం యువభారతి తన సభ్యులవరకే పరిసీమితం చేసుకున్నది. వ్యక్తిగతంగా రచయిత తన భావాలను ముద్రించి ప్రజా సమూహానికి అందజేయగలగడం మన దేశంలో ఎంత కష్టమైన విషయమో రచయితలకు, పాఠకులకు తెలుసు. ముద్రణ వ్యయాన్ని తామే భరించి రచయితలు సంస్థపక్షాన పుస్తకాన్ని ప్రచురిస్తే కొందరికిది విడ్డురంగా తోస్తుంది. ప్రసిద్ధిని పొందితేనేగాని వ్యాపారంలో ఆరితేరిన ప్రచురణకర్తలకు రచయితను లాభాలకోసం వినియోగించుకోవాలనే అభిప్రాయం కలుగదు. నిజానికి ప్రతి రచయితా ప్రఖ్యాతుడవడానికి పూర్వం పడిన అవస్థలు ఎరుగని వాళ్ళు పుస్తక ప్రచురణ వ్యవహారాన్ని గూర్చి తలపోసుకోకపోతే మంచిది. సంస్థ ద్వారా తన వ్యక్తిత్వంలోని పార్థక్యాన్ని పలువురికీ తెలియజేయడానికి సంస్థకు నష్టంరాని పద్ధతిలో సభ్యుడు ప్రయత్నిస్తే అందులో అనౌచిత్యం ఏమీ లేదు.

యువభారతి ప్రచురించిన తన సభ్యుల కవితా సంకలనాలలో 'మేం' నాల్గవది. 'మేం' లో ఇద్దరి రచనలు మాత్రమే వున్నాయి. ఒకడు సుధామ (అల్లంరాజు వెంకటరావు). మరొకడు నాగినేని భాస్కరరావు. ఇంతవరకు వచ్చిన యువభారతి కవితా సంకలనాలలో వీళ్ళ రచనలున్నవి. ఇవికాక, ఆకాశవాణిలో ప్రసారమైనవి, ఇంకా వివిధ పత్రికలలో ప్రచురితమైన కవితాఖండికలను కొన్నింటిని ఏర్చికూర్చి 'మేం' గా రూపొందించి అందిస్తున్నాం. వీరిద్దరూ విద్యార్థికులు. విశ్వవిద్యాలయ పట్టభద్రులు. సుధామ చదువుతున్నదీ ( ఎమ్. ఓ. ఎల్) సృష్టిస్తున్నదీ సాహిత్యమే. నాగినేని చదువుకున్నది వైద్య శాస్త్రం. (ఎమ్. బి; బి.ఎస్.) సృష్టిస్తున్నది సాహిత్యం. ఒకడి వృత్తీ మనఃప్రవృత్తీ రెండూ ఒకటే.మరొకడి వృత్తివేరు, మనఃప్రవృత్తివేరు. ఇద్దరూ యువభారతిసహసమావేశ కర్తలు, యువభారతి పక్ష సమావేశాలను ప్రయోజనకరంగా ప్రతిభావంతంగా దిద్దగలుగుతున్న బాధ్యులైన సభ్యులు.

ఒకడు, 'కత్తి అంచుల మీద రాసుకునడచిన వాడి కథలను చూడ' మంటాడు. మరొకడు 'సూర్యునితో జూదమాడి....చీకటి రాత్రి కిరీటాన్ని పోగొట్టుకుందం'టాడు. ఒకడు 'యదార్థ భారతికి జాగృతాత్మను ముకురంగా పట్టండి' అంటాడు. మరొకడు 'నిస్వార్థ సేవకీ స్వార్థపరత్వానికీ ఒకేచోట ఒకే పీట చూపించే దేవుడి'ని చూస్తున్నాడు. వస్తు వైవిధ్యంతో, క్రొంగ్రొత్త పోలికలతో, సరికొత్త పదబంధాలతో వీళ్ళిద్దరూ ఇరువై రెండు కవితలను ఈ సంకలనంలో పొందు పరిచారు. ఇవన్నీ వచన కవితలే.

వచనకవిత సాహిత్యంలో సరికొత్త ప్రయోగమని అనేవాళ్ళున్నారు. సమగ్ర సాహిత్య సందర్శనం చేయగలిగి, చేసినవాళ్ళన్న మాట కాదిది. కవిత్వం బాహిర రూపానికి విలువలు కట్టే వాళ్ళవాదమిది.

ఏ ప్రాచీనుడూ ఛందోబద్ధంగా రాస్తేనే కవిత్వం అని అనలేదు. ఛందస్సంటే కేవలం ఉత్పలమాలలూ, మత్తేభాలూ, నర్కుటాలూ, నాగబంధాలూ, త్రోటకాలూ, ఆటవెలదులూ కావు. అవి కొన్ని నడకలకు పేర్లు; ఎవడైనా కొత్తగా నడిచి తన దారిని తాను వేసుకుంటే, కొత్తదార్లంటే భయమున్న మరొకడు, ఇంకెందరో ఆ దారిలో సాఫీగా నడిచిపోగలిగారు.

మానవ జీవితమే నిత్య నూతన ప్రయోగానికి ఆమ్రేడితం. అభ్యుదయ పథంలో పయనిస్తున్న మానవుడు చేసే ప్రతి పనీ ప్రయోగమే. ఈ ఇద్దరు కవులూ ఈ ప్రయోగాన్ని చేపట్టి తమకు తోచిన, తమకు నచ్చిన భావాలను అందించడానికి ప్రయత్నం చేశారు. వీళ్ళకున్న వయస్సులో, అనుభవంలో వచ్చిన ఈ భావాలు పరిపక్వమైనవేనా, సమంజసములైనవేనా, యదార్థములైనవేనా అనే పర్యాలోచన చేయవలసింది సహృదయ విమర్శకులు. కుర్రవాళ్ళు కవిత్వం వ్రాయడమేమిటి అనే ప్రశ్న ఓర్పులేక వేసేది. అనుభవం పుంజుకుంటున్న కొద్దీ ప్రతి వ్యక్తి భావవ్యక్తీకరణలో గాంభీర్యం వస్తుంది. సునిశితత్వం వస్తుంది. అది వచ్చేదాకా చెప్పకూడదంటే ఇక చెప్పడం రానేరాదు.

యువభారతి తన సభ్యులలోని కళాశక్తి సుప్తమై వుండిపోవాలనే పద్ధతిలో ఆలోచించదు. తన సభ్యులను ప్రోత్సహించి సాహిత్య ప్రపంచంలో వారికి కూడా స్థానం కల్పించాలనే ఉద్దేశంతో ప్రయత్నం చేస్తున్నది. ఈ కవుల తపస్సు, పరిశ్రమ ఫలించి ఇతోధికమైన కవితా శక్తి వీరిలో విజృంభించాలని, సాహిత్యాభిమానులు, సాహిత్యారాధకులు 'మేం' కవులను ఆదరిస్తారని ఆశిస్తున్నాం.

ఇరివెంటి కృష్ణమూర్తి

అధ్యక్షులు

6 అక్టోబర్, 1974

యువభారతి

# సమకాలికులకు ఆహ్వానం

'మా కవిత్వానికి సమకాలీకుల సహృదయుల సంస్పందన కావాలి' అన్నారీ కవిమిత్రులు నాతో—
అంతా చదివాక అసలు కవిత్వం సంగతి మరిచిపోయాను.
గుండెలో ఎవరో కవిత్వంతో చిలికినట్లు-ఆలోచనల పరంపర—
సూర్యుడిని పిడికిట్లో పట్టుకుని, గుండెమీద రుద్దుకుంటున్న ఆవేశం—
సంఘంలోని పరిస్థితులకు నేను చలించే తీరు—
నా తరం భావాల పదఘట్టన- ఒక్కోగేయం నా వెన్నుతట్టుకుంటూ వెళ్తున్నాయి.
ప్రజల ఆకలి, కన్నీరు, ఆవేశం, తిరుగుబాటు ఒకపక్క—
దోపిడి, పాశవికత, దేవుడికి లంచాలు, కర్మ సిద్ధాంతం మరోప్రక్క—
స్పందించే వాడికి ప్రతిక్షణంలో చైతన్యం లక్షణం ప్రకృతికి
ప్రతి క్షణంలో చైతన్యం లక్షణం జీవనానికి
కాబట్టి వాడు-అగ్ని పుష్పాలు తెచ్చుకుని
అంగార వల్లరి కూర్చుకుని ఎరుపు తూరుపు కొండల్లోకి పరిగెడుతున్నాడు.
జడ బుద్ధుడు
కనిపిస్తున్న నేరాన్ని విన్పిస్తున్న ఘోరాన్ని
కర్మ అని తోసేస్తూ
శాంతి కపోతం రెక్కలు తెగిపడినచోట
నాయకురాలి ఉపన్యాస తుంపరల సెంటు పూసుకుని గంధపు చెక్కల మీది శవంలా బ్రతికేస్తున్నాడు.
ఊహల్లోంచి జీవితాన్ని తిలకించే ఖరీదు కవులు అక్కడక్కడా
కవిత్వాన్ని చెరుస్తూనే ఉన్నారు. వాళ్ళని కవులనడం మానేశారు ప్రజలు.
జీవితంలోంచి భవిష్యత్తును పలుకుతున్నారు యువతరం కవులు.
ప్రజలే కవితా వస్తువు కావడం మంచి మార్పు.

ఈ ప్రజా కవిత్వానికి తెలుగు కవితే ఎర్రబావుటా
కవి వర్గతత్వమూ, కవిత్వమూ విలోమాన నిష్పత్తిలో ఉంటాయి.
ఈ కవులిద్దరూ, అన్నిటా మధ్యతరగతిని ప్రతిబింబిస్తున్నారు.
సాహితీరంగంలో మంచి కార్యకర్తలు, ఇవాళ నోరుతెరిచి విశ్వరూపం చూపిస్తున్నారు.
కవిత్వాన్ని అర్థం చేసుకోవడానికి కావలసింది స్పందించే హృదయం.
''ఇక్కడ ఈ నీళ్ళనిండా కళ్ళేమిటి?'' అని సుధామ మనో నేత్రంముందు చిత్రిస్తుంటే–
''............... 
పిల్లల్ని పెళ్ళాం కనేసింది
అలా తాను.........'' అంటూ భాస్కర్ వ్యంగం కొరడాతో ముఖం మీద కొడుతున్నాడు.
ప్రజారాజ్యంలో స్వేచ్ఛపోతుందనే దొంగ మేధావులు మళ్ళీ మళ్ళీ చదువుకోండి—
''సూర్యుడితో జూదమాడి ప్రతి ఉదయం
చుక్కల రాజ్యాన్నీ, రాత్రి కిరీటాన్ని పోగొట్టుకుంటుంది చీకటి''.
జైళ్ళలో విప్లవకారులను గూర్చి సుధామ—
''సెకన్లు నిముషాల సమూహానికి నాయకులు. చైతన్య సంకేతాలు ప్రసారం చేసే గంటలు.'' అంటాడు.
కాలం విప్లవాన్ని కోరుతుందన్న సత్యాన్ని చిక్కటి కవిత్వంగా చెప్పారు.
మరికొంత పరిపక్వత అవసరమనిపించింది అక్కడక్కడా.
భవిష్యత్తులో ఇంకా మంచి కవిత్వం వ్రాయగల శక్తి కనిపించింది వీరిలో.
కాలానికి మించిన తూనికరాళ్ళు ఏముంటాయి?
''మార్పు ప్రకృతి సహజం. వ్యవస్థ మారకూడదనుకోవడం పుట్టిన బిడ్డ
పెరుగ కూడదనుకోవడమే.''
మార్పును కోరుతున్న నా తరం మిత్రులుగా వీరికి నా ఆహ్వానం.

శుభాకాంక్షలతో
డా॥ గాంధీజీ యలమంచిలి
27–9–74.

# వీళ్ళంతా ...

శ్రీ శీలావీర్రాజుగారు–మేం ఇద్దరం కలిసి 'మేం' గా మీముందుకు రావడానికి ప్రేరణనిచ్చి, ప్రోత్సాహాన్నిచ్చి, మా కవితల్లో మేమే గమనించలేని మంచి ఖండికలను ఏర్చికూర్చి, మాకు ముఖ చిత్రాన్ని సమకూర్చి, యువకవులను గూర్చిన తమ అమూల్యమైన, విశ్లేషణాత్మక వ్యాసరచన నందించి పుస్తకాన్ని అందంగా తీర్చిదిద్దడానికి, ఈ సంకలనం ప్రయోజనవంతంగా రూపొందడానికి వెన్నుతట్టారు, వెంట నిలిచారు.

డా॥ గాంధీజీ యలమంచిలి మాతోబాటు రచనా వ్యాసంగం చేసే సమకాలీన కవి మిత్రునిగా మా రచనల గురించిన తన హృదయస్పందనలను అక్షరాలుగా కూర్చి స్నేహ హస్తాన్ని అందించాడు.

శ్రీ అల్లంరాజు రాధాకుమార్ (రాధాయి), శ్రీ అయలసోమయాజుల నాగేశ్వరరావు,

శ్రీ కె. వి. కామేశ్వరరావు మా పట్ల అభిమానాన్ని వెల్లడించిన ఆప్తులు.

వీళ్ళంతా పుస్తక ప్రచురణకు ఆర్థికంగా ఋణాన్నీ, హార్దికంగా ఆదరణాన్నీ అందించారు.

మా కొక వ్యక్తిత్వాన్ని, మాలోని రచనా శక్తికి ఉత్తేజాన్ని కల్గించి, ఈ ప్రచురణ యువభారతి ప్రచురణగా వెలువడడంలో మాకు అన్ని విధాలా స్వతంత్ర ప్రతిపత్తి నిచ్చిన యువ భారతి సంస్థకూ, అధ్యక్షులు శ్రీ ఇరివెంటి కృష్ణమూర్తి గారికీ, సమావేశకర్త శ్రీ వంగపల్లి విశ్వనాథంగారికీ, కార్యదర్శి శ్రీ సింగంపల్లి వెంకటేశ్వరరావుగారికీ, సహసమావేశకర్త శ్రీ ఆర్. రాజన్నగారికీ మా కృతజ్ఞతా పూర్వక వందనాలు.

అచ్చు వ్యవహారాల్లో అవసరానికి ఆదుకున్న మిత్రులు శ్రీ దేవీప్రియ గారికి, శ్రీ విశ్వనాథ సూర్య నారాయణ గారికి మా అభివందనాలు.

ముఖచిత్రం బ్లాకులు అందంగా తయారు చేసిన మోహన్ ప్రోసెస్ వారికీ, ముఖచిత్రాన్ని చక్కగా ముద్రించిన విస్టాస్ ప్రింటర్స్ వారికీ మేం కృతజ్ఞులం.

ముఖ్యంగా సకాలంలో, సక్రమంగా, సమర్థవంతంగా తమ శ్రమను వెచ్చించి మాకు సహకరించి 'మేం' సంకలనాన్ని ముద్రించిన శ్రీనాథ ప్రింటర్స్ కార్మికులకు మా ధన్యవాదాలు.

వీళ్ళంతా సమిష్టిగా– పుస్తకం వెలుగులోకి రావడానికివెనుక బలమైన చైతన్యశక్తిగా రూపొందారు. ఆ శక్తికి వినమ్రులం మేం —

అక్టోబర్' 6, 1974
హైదరాబాదు.

సుధామ
నాగినేని భాస్కరరావు

# సుధామ


| | | | | పేజి నెం. |
|---|---|---|---|---|
| 1. | అంగారవల్లరి .... | — | 14-7-1974 .... | 9 |
| 2. | గంటలు .... | | 14-7-1974 .... | 10 |
| 3. | రేపుని విశ్వసించు .... | ప్రజాతంత్ర (వారపత్రిక) | 18-6-1970 .... | 11 |
| 4. | హూ ఈజ్ హూ .... | విశాలాంధ్ర (దినపత్రిక) | 15-8-1973 .... | 13 |
| 5. | సంఘర్షణ .... | స్రవంతి (మాసపత్రిక) | ఏప్రెల్ 1969 .... | 16 |
| 6. | వేదనావైజయంతిక .... | స్రవంతి (ఘాసపత్రిక) | నవంబర్ 1972 .... | 18 |
| 7. | పుల్లగీయాలి .... | జ్వాల (వారపత్రిక) | 19-6-1970 .... | 24 |
| 8. | గరీబీ దేవుడు .... | చుక్కాని (వారపత్రిక) | 22-9-1973 .... | 25 |
| 9. | ఈ జాతిచరిత్రచూస్తే.... | హారతి (మాసపత్రిక) | జూన్, 1971 .... | 26 |
| 10. | కన్నీటికి జ్ఞానంలేదు .... | | 20-2-1972 .... | 28 |
| 11. | నేను .... | ఆంధ్రప్రభ (వారపత్రిక) | 16-8-1972 .... | 30 |
| 12. | ఎక్స్‌రే .... | ఆంధ్రపత్రిక (వారపత్రిక) | 20-8-1971 .... | 31 |
| 13. | గెరిల్లా సూర్యుడు .... | కృష్ణాపత్రిక (వారపత్రిక) | 1-12-1973 .... | 32 |
| 14. | చెమటవర్షం .... | చుక్కాని (వారపత్రిక) | 27-10-1973 .... | 33 |
| 15. | వసంతానికో ఉత్తరం.... | స్రవంతి (మాసపత్రిక) | జూలై, 1972 .... | 34 |
| 16. | నాయకునికి నిత్యపూజ.... | విశాలాంధ్ర (దినపత్రిక) | 4-9-1970 .... | 37 |
| 17. | జైత్రయాత్ర .... | విశాలాంధ్ర (దినపత్రిక) | 23-9-1969 .... | 40 |
| 18. | నాయకురాలు పాలిస్తోంది .... | చుక్కాని (వారపత్రిక) | 6-5-1972 .... | 44 |
| 19. | కథానాయకుడి కథ .... | — | 23-9-1974 .... | 46 |
| 20. | నగ్నత్వం .... | — | 4-9-1974 .... | 49 |
| 21. | ప్రైస్ స్పైరల్ అను ధరలో ధరవరలు .... | స్రవంతి (మాసపత్రిక) | డిసెంబర్, 1973 .... | 50 |
| 22. | ఈ దీపం వెలుగదు జ్వలిస్తుంది .... | నెలవంక (వార్షిక సంచిక) | 1969-70 .... | 56 |

# నాగినేని భాస్కరరావు


| | | | రచనకాలం | పత్రికలలో ప్రచురితమైన వివరాలు | | పేజీ |
|---|---|---|---|---|---|---|
| 1. | మారేస్థితి | .... | 7-2-1972 | ఆంధ్రజనత. | 27-2-1972 | 9 |
| 2. | ఔ | .... | 19-4-1973 | కల్పన. జూలై | 1973 | 10 |
| 3. | హెచ్చరిక | .... | 8-9-1972 | — | | 11 |
| 4. | ఖరీదు | .... | 3-8-1973 | నేత. | 15-8-1973 | 12 |
| 5. | యువతరం | .... | 6-8-1971 | నేత. | 27-8-1971 | 14 |
| 6. | వాదనావేదన | .... | 30-6-1974 | యోజన. | జూలై 15. 1974 | 15 |
| 7. | నడక | .... | 1-9-1974 | ప్రజావాహిని. | 2-10-1974 | 23 |
| 8. | దేవుడు | .... | 20-5-1971 | చుక్కాని. | 2-4-1972 | 24 |
| 9. | పాడుబడ్డ బావి | .... | 10-8-1972 | నేత. | 1-9-1972 | 25 |
| 10. | జ్ఞానం | .... | 10-1-1974 | యువమిత్ర. | జూలై, 1974 | 27 |
| 11. | ఏళ్ళు | .... | 16-9-1974 | — | | 28 |
| 12. | సెక్యులరిజం | .... | 23-9-1970 | ప్రజాతంత్ర. | 22-10-1970 | 29 |
| 13. | నిర్వీర్యం | .... | 17-6-1974 | ఆంధ్రజ్యోతి. | 2-8-1974 | 32 |
| 14. | శశికళలు | .... | 18-4-1973 | చుక్కాని. | 5-5-1973 | 33 |
| 15. | ఇది పుష్పకవిమానం | .... | 20-10-1970 | — | | 34 |
| 16. | సంచలన చిత్రం | .... | 10-9-1972 | జయశ్రీ. | జూలై 1973 | 36 |
| 17. | ఎందుకలా ! | .... | 1-8-1969 | నేత. | 10-10-1969 | 45 |
| 18. | గర్జన | .... | 29-8-1972 | అలజడి. కవితాసంకలనం. 2-10-1972 | | 46 |
| 19. | బ్రతుకు బొంగరం | .... | 27-1-1972 | ఆంధ్రజనత. 6-2-1972 | | 48 |
| 20. | శస్త్రప్రయోగం | .... | 18-9-1974 | — | | 50 |
| 21. | గురువిందలు | .... | 18-9-1973 | నవ్యాంధ్ర. 1974 | | 51 |
| 22. | కవికుమారుడి ఆత్మహత్య | .... | 28-9-1974 | — | | 53 |

## అంగారవల్లరి

కాలకుండా ఎగిరిపోయే ఆత్మలసంగతి మరచిపో
కాలేదేహంతోనే కదలిరా
పీర్లగుండం పాదాల ఎరుపులు
మతం పేరుతో నాకు చూపించకు
ముళ్ళల్లో, డొంకల్లో, కొండల్లో తిరుగుతూ
రక్తంనిప్పులతో కాలి ఎర్రబడిన
పాదాలపథంలోకి ఇలారా

మెత్తని పూలజీవితం వాడి, తగులడి
కత్తిఅంచులమీద రాసుకు నడచినవాడి కథలు
చరిత్రపుటల్లో చూడు
ప్రతి నిమిషం సంఘర్షణలో—
నొక్కుతున్న కాళ్ళను ఒత్తుతూ
దండంపెట్టి దండలువేసే
బానిస దారిద్ర్యంలోంచి—

ప్రతి చెమటచుక్కను, కన్నీటిబిందువును
పైవాడి స్నానపానాదుల కందించి
తానుమాత్రం మురికిలోనే మగ్గిపోయే
దుర్భర వేదనలోంచి—
కాలేకడుపుతో, మండే గుండెతో
అధికారికి మేడలుకట్టించి

సుధామ

## మారేస్థితి

వానతో ఏడ్చిన ఆకాశం
వెన్నెలతో నవ్వుతుంది
వేర్పాటుకు నడిచిన జనం
తోడ్పాటుకు కదల గలరు

హింసించెడి సర్పాన్ని చంపేందుకు
చలిచీమల్లో వుంది కట్టుబాటు
ప్రజాద్రోహి వర్గాన్నిక పడగొట్టాలని
అణగారిన జాతులలో వస్తున్నది కట్టుబాటు

సూర్యుడితో జూదమాడి ప్రతిఉదయం
చుక్కలరాజ్యాన్నీ, రాత్రికిరీటాన్నీ పోగొట్టు
కుంటుంది చీకటి
ధనస్వామ్యంపై దాడిచేసి ప్రతిచోటా
దాస్యం రాజ్యాన్నీ, దరిద్రం కిరీటాన్నీ
పోగొట్టుకోదేమిటి బీదబ్రతుకు ?

కొండలతో ఢీకొన్న రాళ్లు
వరదల్లో కలుస్తాయి క్రమేణా ఇసుకరేణువులై
ఎన్నికలకు ఓట్లతో ఢీకొని గెల్చినవాళ్లు
చేతల్లో కలియరేమిటి ఒక్కొక్కడికి
తానొక్కొక్కడై ?

నాగినేని భాస్కరరావు

తానుమాత్రం తెలియకనే
ఆ అధికారి పాముపడగలోనే
అమాయకంగా పడుకునే
నికృష్ట స్థితిలోంచి——

నిప్పులు చిమ్ముకుంటూ ఎగసి
నింగిఅంచులు కాల్చి
నిబిడాశ్చర్యం కలిగించేలా
ఈ అట్టడుగు అన్నదమ్ములను మేల్కొల్పడానికి
కత్తిఅంచులమీద రాసుకు నడవడానికి
సిద్ధపడు

అగ్నిపుష్పాలు తెచ్చుకుని
అంగారవల్లరి కూర్చుకుని
ఇదిగో ఈ ఎరుపుతూరుపు కొండలోకి
కబురువస్తోంది రా ! * (14–7–1974)

## గంటలు

చిన్నముల్లూ పెద్దముల్లూ
అధికారులిద్దరూ కూడబలుక్కుని
ఆర్డర్ పాస్‌చేసినప్పుడు
అడుగున జైల్లో
పోలీసులాఠీ పెండ్యులం

సుధామ

ఆకుల్ని రాలుస్తాయి చెట్లు
కొత్త చివురులు పుట్టడానికి
అసమానతల్ని వదలదేమిటి ఈ సంఘం
కొత్తవ్యవస్థ పుట్టడానికి ?

ప్రతిక్షణంలో చైతన్యం లక్షణం ప్రకృతికి
ప్రతికణంలో చైతన్యం లక్షణం జీవనానికి
ప్రతివానికి లేదేమిటి చైతన్యం ప్రవృత్తిలో ?
ప్రతిమనసుకు కలుగదేమిటి చైతన్యం
ఆలోచనలో ?* (7–2–1972)

## ఔ

బద్ధకస్తుల కాలంలో
బలహీనులదే రాజ్యం

అర్ధరాత్రి చీకటిలో
అన్యాయానిదే భోజ్యం

అజ్ఞానం లోకంలో
ప్రశ్నించడమే పాండిత్యం

ఆశయాలు మరచిన దేశంలో
అహింసావాదులే హంతకులు

పాడుబడ్డ సంఘంలో
నీతికి నిలబడటమే పిచ్చి

మేం

నాగినేని భాస్కరరావు

కుడిఎడమల కుళ్ళబొడుస్తూంటే
గొంతెత్తి నినదించే గంటలు

నినదించే ప్రతిసారీ
కోట్లగుండెల్లో కదిలింపు
మనిషిని ఆచరణలో పెట్టించే కుదింపు

కాలం జైల్లో బందీపడికూడా
కాలాని కెదురీదమని ప్రబోధించే గంటలు
సెకన్లు నిమిషాల సమూహానికి నాయకులు

ఒక యంత్రాంగానికి బంధింపబడీ
చైతన్యసంకేతాలు ప్రసారంచేసే గంటలు
కోట్లమందికోసం తాము
అయినా—ఎవరికోసం ఆగకుండానే...
నిరంతరం మేల్కొల్పులతో యుగప్రస్థానం

గంటలు
నిత్యం పోరాటానికి పిలుస్తూ
గంటలు *

(14–7–1974)

## రేపుని విశ్వసించు

నిన్న నీళ్లుకారి
ఇవాళ నిరాశపేరి

సుధామ

పరస్పరం ద్వేషించే సమయంలో
బయల్పడుతాయి నిజచరిత్రలు వేరువేరుగ

దౌర్జన్యం అన్నార్తుల వణచేచోటు
శాంతికపోతం రెక్కలు తెగిపడేచోటు

ఒక్కసారే పెల్లుబికే పీడితజన కోపానికి
మితిమీరిన అక్రమం నెత్తురుకక్కి చస్తుంది *

(19–4–1973)

## హెచ్చరిక

స్వార్థం కాళ్లుపట్టే నువ్వు
ఇంకెప్పుడూ మాట్లాడకు
నీవే గొప్పని కాట్లాడకు

కనిపిస్తున్న నేరాన్ని
వినిపిస్తున్న ఘోరాన్ని
'కర్మ' అని తోసేయకు
నీ జంబూకం చేష్టలకు యిక పడుతుంది కత్తెర

కల్పించిన కుతంత్రాన్ని
సృష్టించిన అడ్డదారుల్ని
ఆశ్రయించిన అవకాశవాదాన్ని
'కాలం' పేరు చెప్పి సమర్థించకు
నీ గూడుపుఠానీ వ్యవస్థకు తప్పదు శస్త్రచికిత్స

వాగినేని భాస్కరరావు

రేపుపై ఆశను రేప్ చేసుకుంటున్నావు
సమాధిచేయబడిన చైతన్యంతో
చింతల దుప్పటి కప్పుకుంటున్నావు
ఏ పంచన చూసినా వంచన
ఏ వంతెన ఎక్కినా దిగుడుబావి
లభిస్తున్నాయని భయపడుతున్నావు
రాజకీయాల రంగులరాట్నం కళ్లు తిప్పిందని
ప్రజాప్రభుత్వపై విశ్వాసాన్ని అణిచేసుకుంటున్నావు
ఇది తగనిపని !
కంటిన్యుయేషన్ చేయకు
కల్లోలం రేపు
ఎప్పుడూ ఒకే గాడిచుట్టూ తిరిగే ఎద్దువికాకు
అది కాలంకాదు కనుక !
ఆ విశ్వాసం వుంచు చాలు
నిన్నకారిన నీళ్లు నీ ఫలానికి కొబ్బరినీళ్లు కానియ్యి
పేరుకున్న నిరాశను కరగనియ్యి
నీళ్ళను, నిరాశను నైలునదిలో విసరి
రేపువైపు ఆశ సారించు.

చింతలదుప్పటి కాక
చిరుదీపం వెలుగులు కప్పుకో——
వంచనను ప్రక్కలు చేయగలవు
దిగుడుబావి పూడ్చి

సుధామ

## 12

నీ కసాయితనంలో
స్రవించిన మా స్వేద బిందువులు,
కారిన మా కన్నీళ్లు
చిందిన మా రక్తబిందువులు
విప్లవలావాలై నిన్ను మాడుస్తాయి.
తాత్కాలిక ఓటమి మాకు కాదు కొత్త
విజయం సాధించేవరకూ వదలం మా పంత.
గతమంతా నీదని మురియకు
వర్తమానంలో నీకు పెద్దభాగమున్నా——
భవిష్యత్తు అందరికీ సమానం
అది మర్చిపోకు ! *

(8–9–1972)

మేం

## ఖరీదు

వస్తువు కావాలా ?
ఎంతని అడగవద్దు
దేనిఖరీదు ఇంతని స్థిరంగావుంది చెప్పండి ?
'బజార్లో అన్నిటిధరలూ ఆకాశమంటినా
వస్తువులు దొరకవు
బ్లాకులో డబుల్ రేటుకూ్కడా దొరకవు——
జీవనప్రమాణం పెరిగిందంటే పోదూ!
పాతికేళ్లుదాటినా ఎదగనిబుర్రకు వస్తుందా
యింతకన్న మించి ఐడియా ?

నాగినేని భాస్కరరావు

ఎత్తయిన ఆశయాల నధిరోహించు.
రాజకీయాలకు చెదరకు.
భయపడేవాడికన్నా బలహీనుడు లేడు
ప్రజాప్రభుత్వపై అవిశ్వాస తీర్మానాలెందుకు
నువ్వో అది నువ్వో అది మార్చగలవు
రేపుపై ఆశను రేప్ చెయ్యకు

రేపు ఇవాళ్టికి తమ్ముడు — ఎల్లుండికి అన్న
అన్నదమ్ములిద్దరూ నవతరం వారే
సృజనకు చేతల్లో చోటిచ్చినవారే

రేపును విశ్వసించు
ఇవాళ ఆశతో నిశ్వసించు *

(ప్రజాతంత్ర 18–6–1970)

## హూ ఈజ్ హూ

ఈ గాలిగుడ్డ నీడక్రింద
నిదురించిన ఊపిరులను లేపి
పరిచయం చేయాలని,
జీవచ్ఛవాలై, శవాలుగా లెక్కకట్టబడి
మరణాల రిజిస్టర్ కెక్కిన మహనీయతను
మరోమారు గుర్తుతేవాలని,
ఈ ఊపిర్ల గురించే పీర్ల పండగ జరిపి
ఈ శవాలగురించే మొసలి కన్నీటి జాగరణలు సలిపి

సుధామ

జాతినేతలు కరువై దిగజారిపోతున్నది
ఇందుకే ఇండియా'
అంటున్న అభ్యుదయకవిని తప్పించుకొని
అంగట్లోకి వెళ్లాను సిరా కొనుక్కుందుకు.
దానిధరా పెరిగింది
కాగితంధర అంతకన్నా పెరిగింది
గొణుక్కుంటూ తిరుగుముఖంపట్టిన నాకు
అదృష్టవశాత్తు
అగుపించారు పంతులుగారు
'ఏమి స్వామీ !' అని అడిగాను షేకారుకోక
'ఏముందయ్యా !
రంగెలిసి పోయిందని
పాత జెండాను
ప్యూను రంగయ్యకు దేనికో వాడుకొన్నాడు
రేపు జండా వందనం !
మళ్ళీ కొందామంటే—
మాజీమంత్రులు తానులు తానులు కొన్నారట
దాంతో దానిధర
ఆకాశంలో వుంది' అన్నారు పంతులుగారు
రేపు జండా వందనం......
రేపు జండా వందనం......
రేపు...జండావందవం......

నాగినేని భాస్కరరావు

గాలిగుడ్డ పేరుచెప్పుకుని
కొత్తటోపీలు పెట్టుకుని
గావంచాలు, సిల్కులాల్చీలు కట్టుకుని
ఇవాళ దేశాభ్యున్నతిని తద్దినం గా రెగా వముల్తున్న
మహావక్త నాయకమ్మన్యులదిరేలా
నిదురిస్తున్న ఊపిరిలోకి కొత్తరూపాన్ని వదిలి
శవాలకు కొత్తజీవాన్ని పోసి
సడలిపోతున్న వెన్నెముకను తిరిగి నిలబెట్టాలని,
స్వాతంత్ర్యం
గెడకఱ్రమీద నాట్యంచేస్తున్న దొమ్మరిదని
దాన్ని స్వతంత్రంగా తనకోసమే వుంచేసుకుని
దాని నరాలన్నిటిని తనకోసమే పిండుకొని
అణువణువునూ అనుభవించి పిప్పిచేసే—
చుప్పనాతి నేతిబీర నేతలను
నిలువునా నిలదీసి శిలచేయాలని,
రండి—
చరిత్రనే సృష్టించి
చరిత్రనుండి స్ఖలితమౌతున్న ఊపిరులను
మీ ప్రాణంలోకి నింపుకోండి.
మీ నిట్టూర్పుల సెగలకే
నీతిబాహ్యాత భస్మమయ్యేలా చూడండి.
ఇదిగో ఈ గాలిగుడ్డ నీడక్రింద
పాతికేళ్ళ మూర్ఛలో వీరంతా...

సుధామ

వందనం..........
.................. * (3–8–1973)

## యువతరం

నాతరం యువతరం
భారతం భావితరం
ఉద్వేగాల, ఉద్రేకాల ఉచ్చులో
నిరంతరం చిక్కుకునే తరంకావద్దు
నాతరం
దురాచార, దుష్కర్మల నీడల్లో
నడువకూడదు, తల దాచుకొనగూడదు
నాతరం నిండుగుండెల్లో
ఏ మూలనైనా, ఎక్కడో
ఒక్కచోటైనా రవంత ఆలోచన
చోటు చేసుకుంటే చాలు.
చరిత్ర ముఖాల్నిచూసి
వినూత్న జీవనానికి
క్రాంతిపథంలో నాందిపలికి
ప్రగతిమార్గాన నడిస్తే చాలు
నాతరం
ద్వేషం దాసోహం చెయ్యొద్దు
ఎదలోపల దానిరంగు వెయ్యొద్దు
నాతరం

నాగినేని భాస్కరరావు

శాంత్యహింస ధర్మన్యాయమూర్తులు
స్వాతంత్రవిహంగ ధావళ్యస్ఫూర్తులు
వీరందరికీ ఇంకా బానిసతనం తీరలేదు
శృంఖలాలు వీడలేదు.
వేసుకున్న చెట్టుకు మెరుగు మేడిపళ్లు పుట్టాయి
నిగనిగలతో ధగధగలతో జాతి పరవశిస్తున్న వేళ
ఇవాళ — పొట్టలు పగిలాయి
పురుగులు దొర్లుతున్నాయి.

రక్తాలు కార్చినవాళ్ళకు
శక్తులు ధారపోసిన వాళ్ళకు
సమాధి నీడతప్ప మరోజాడలేదు—
మీరంతా వీరితో సమాధుల్లోంచి లేచిరండి
ఈ మేడిపండు సమాజాన్ని ప్రక్షాళితం చేసి
వేడివెలుగు నింపుకొని
కొత్తజవాన్ని, జీవనాన్ని స్థాపితంచేయండి
చైతన్యవాయువుల్ని విప్లవగంధంతో పూరించి
నిజానికి పరిచయపత్రం రాయండి
యదార్థభారతికి
జాగృతాత్మను ముకురంగా పట్టండి *
(విశాలాంధ్ర, 15–8–73)

సుధామ

మేం

సహాసం సహవాసం చెయ్యాలి
జడతజన్మకికి రాజీనామా యివ్వాలి
నాతరం
ఆకలి ఆర్తనాదాల ఆలకించి ఆదుకోవాలి
అన్యాయం అట్టహాసాలను అణచివేయాలి
నాతరం
పరిస్థితుల నెదుర్కొనే స్థైర్యం పొందాలి
నిరంకుశత్వం శరీరాన్ని చీల్చేసే ధైర్యం పొందాలి

నాతరం
నవసమాజ నిర్మాణభారం వహించాలి
మనిషిలో మంచినిపెంచే ఘనతరం కావాలి
నాతరం
మళ్ళీ మోసపోవద్దు
మధ్యలో కూలబడవద్దు * (6–8–1971)

## వాదనా వేదన

డియర్ ఫ్రెండ్ !
నీవు చెప్పేదంతా నిజమేకావచ్చు
"ఈ దేశంలో పుట్టడమే
నేను చేసుకొన్న నేరమనీ—
ఇక్కడ
విజ్ఞానానికి, విద్యావేత్తలకు

నాగినేని భాస్కరరావు

# సంఘర్షణ

## అసమర్థత :-

వద్దు !
ఈ గది బాగాలేదు
అంతా దుర్గంధపు వాసనలే
తోటివాడు
తోడువాడుగా కనబడటం లేదు
ఈ కాలండర్ కాగితాలు
తొందరగా తిరిగిపోవడం లేదు
భారంగా కాలం కాళ్ళీడుస్తోంది
ఈ జీవితానికి అర్థం, నిర్వచనం
అర్థం కావడం లేదు
ఈ గది
నాకునచ్చని నేనుమెచ్చని
అధోగతిలా వుంది
అధ్వాన్నపు కవితలా వుంది
అందుకే అంటున్నాను——
ఈ గదికి తాళాలువేసి వెళ్ళిపోతాను
గోరీతలుపులు తెరిచి
అందులో వెచ్చగా పడుకుంటాను
ఈ గది కూలితే నాకేం
కుళ్ళుతూవుంటే నాకేం

సుధామ

16 శాస్త్రజ్ఞులకు, డాక్టర్లకు, ఇంజనీర్లకు
సరైన పరిగణన లేదని——
ప్రభుత్వ ప్రకటనలకూ
దాని కార్యాచరణకూ పొంతన లేదని——
నా శక్తియుక్తులు
ఇక్కడ నిష్ఫలమని——
కొన్ని సంవత్సరాలు శ్రమించి,
ఎంతోధనాన్ని వెచ్చించి
కుటుంబాన్ని అప్పులపాలు చేసి,
కరువునూ,
ఎదురుదెబ్బల బరువునూ భరించి
నేర్చిన జ్ఞానానికి
విలువిచ్చి వెలకట్టడం లేదని——
కుండపోతగా కురుస్తున్న అవినీతివర్షంలో
పెనుతుఫానులా వీస్తున్న కులతత్త్వం గాలిలో
బడుగువాళ్ళపై పిడుగులై
పడుతున్న లంచాల మెరుపుల్లో
వినగల చెవులుండీ బధిరమైన అధికారం ఉరుముల్లో
ఈ చతుస్థితులకు తోడైన స్వార్థం చీకటిలో
ఎప్పటికీ తెల్లవారని సమస్యల రాత్రిలో
నా జీవనశకటం కదిలేస్థితిలో లేదనీ——
అందుకే ఈ దేశంలో జీవచ్ఛవాన్ని కాలేననీ——
ఈ దేశం విడిచిపోయి

మేం

నాగినేని భాస్కరరావు

ఈ గది అద్దె కట్టుబాట్లకు
నే కట్టుబడి వుండలేను
అందుకే వెళిపోతాను
బలవంతంగానైనా
గోరీతలుపులు తెరుస్తాను

## స్థైర్యం :-

వద్దు!
ఆగు
నీకు నచ్చని అధోగతికవిత——గోరీ
వెళ్ళకు
ఈ గది బాగుచేసుకో.
అదీ చేవతనం ! అదే గొప్పతనం
పలాయనవాదాన్ని పటాపంచలు చెయ్.
ఈ గదిలోని అవినీతికన్నాలను
నీ నిజాయితీ సిమెంటుతో పూడ్చగలవు
ఈ గది దుర్గంధపు వాసనలను
నీ నిలుకడతనం ఫినాయల్‌తో కడగ్గలవు
జీవితాన్ని నిర్వచించలేమన్నది కూడా
జీవితానికి ఒక నిర్వచనమే.
తోటివాడిని నీ సౌభ్రాతృత్వంలో ముంచి
తోడుగా వుంచుకో !
వద్దు ! గోరీమాట తలపెట్టకు.

సుధామ

17 మరో దేశంలో—ఓ చోట
హాయిగా జీవితాన్ననుభవిస్తావనీ—"
చెప్తున్నావ్.

దేశానికి గతకాలం చేసిన గాయాల్ని మాన్పే
సరైన నాయకత్వపక్కు లేనందున—
హలాన్ని పట్టి పొలాల్ని సాగుచేసే రైతు—
కలాన్ని పట్టి కాలుష్యాన్ని కడిగివేసే కవి—
బలాన్ని తట్టి ఉత్పాదనపెంచే కార్మికుడు—
పోశనతో కొట్టబడి,
తరతరాలుగా వున్న నిరక్షరుడు—
హేతువునూ, ధాతువునూ ఆపోశనగొన్న జ్ఞాత—
పీడకుని ఆటకట్టి, పీడితుని బాధలతీర్చే సంస్కర్త—
నీలా ఎన్నో అన్యాయాలకూ,
బాధలకూ గురౌతున్నారు.

కాని—
తమని తాము సంస్కరించుకొని
తమయింటిని తాము చక్కబెట్టుకొని
తమసంఘాన్ని తాము తాళనచేసి
తమదేశాన్ని, జాతిని ప్రబోధించి
జాతిలో పేరుకొంటున్న నిర్వీర్యతను తొలగించి—

దేశానికి, జాతికి
స్వయంప్రతిపత్తిని కల్పించి

మేం

నాగినేని భాస్కరరావు

నీ బ్రతుకు భవిష్యత్తుకు గోరీకట్టకు.
తిరుగబడు—
అధికారదర్పానికి, అన్యాయానికి.
ఆ విప్లవంలో చచ్చినా ఫరవాలేదు—
నీ ఆశయాల త్రాటితో
నీ వెనుక పురోగమించగల వారుంటారు
అప్పుడనుకుంటావు —
ఈ కేలండర్ కాగితాలు
ఇంత తొందరగా తిరిగిపోతున్నాయేమిటని *
(స్రవంతి ఏప్రిల్ '1969)

## వేదనావైజయంతిక

ఇక్కడ
ఈ నీళ్ళనిండా కళ్ళేమిటి ?
మంటల్లో కడుపేమిటి ?
బాధలో, భయంలో, వేడిలో, వేదనలో
చిక్కుకున్న హృదయాలేమిటి ?
ఇందాకనే కదూ—
ఇంపాలా కారుమీద
ఇరవై అంతస్థుల ఇంటిమీద
ఇంగ్లీషులో మాట్లాడిన
తెలుగుపెద్ద అభిభాషణం మీద
ఆనందంగా ఎగిరాను!

సుధామ

అసమానతలతో, ఆర్థికదుస్థితితో
అరాచకశక్తులతో, ఆందోళనకారులతో—
తామే పోరాటం జరిపి
దేశాన్ని స్వయంసమృద్ధం చేయాలని—
జాతిని జాగృతం చేసి
సోషలిస్టు సమాజాన్ని స్థాపించాలని
ఈ దేశంలో వుంటూనే—
ఈ జాతిలో మనుతూనే—
ఈ కుళ్ళువ్యవస్థతో జీవిస్తూనే—
కొనసాగిస్తున్నారు తమ ప్రయత్నాలను
కొనసాగిస్తున్నారు పాశవిక శక్తులపై —
తమ పోరాటాన్ని
కొనసాగిస్తున్నారు జాతీయత లేని
హీనులపై సమరాన్ని
కొనసాగిస్తున్నారు పెత్తందార్లపై రణాన్ని
కొనసాగిస్తున్నారు ఈ సంఘానికి పుట్టిన వ్రణానికి
శస్త్ర చికిత్సను.
పరిస్థితులతో రాజీపడకుండా
తమరాజ్యాన్ని సృష్టించ బోతున్నారు.
అలా కాక—పరిస్థితులకు భయపడి
డబ్బుకోసమని దేశాన్ని వదిలిపెట్టి
మరొకరికి బానిసగా—
తమ ధీశక్తుల్నీ, తమ వృత్తివిద్యనూ—

మేం

నాగినేని భాస్కరరావు

ఒక్కడూ ఆకలిచావు చావలేదని
పాతికేళ్ళ ప్రణాళికా ప్రగతిని—పకోడీల్లా,
ఉదరస్వభావులైన మంత్రిగారు
కరకర నమిలి మాట్లాడ్డం విన్నాను!

శాంతికపోతం చాచాభుజాలనుండి
సిమ్లా శిఖరాగ్రాలదాకా ఎగిరిపోయిందని
దుర్మార్గుల దాడికిక అడ్డుగోడలు నిర్మింపబడ్డాయని
జాతీయత కలలు, కన్నీళ్ళు, నేలరాలవని
స్వేచ్ఛను వాళ్ళంతా కప్పుకుని
దిగంబరంగానైనా నడవ్వచ్చనీ
ఇందాకనే కదూ
రజతోత్సవాల ప్రసంగాల్లో తెలుసుకున్నాను!

వరదలు, తుఫానులు, అగ్నిప్రమాదాలు
ఆకలిచావులు, పేదరికాలు, కులమత తత్వాలు,
నికృష్టపు చదువులు, హీనసంస్కారాలు
భూసంస్కరణల్లానే సంస్కరింపబడి,
నమస్కరింపబడి—
మళ్ళీ చిన్న మొలకగానైనా వెలుగుచూడక
వెళ్ళిపోతాయనీ
వెలుగూ, వెన్నెలా, ఆనందం, ఆరోగ్యం
అన్నీ ఇక మనిషిసొత్తేననీ—అన్న

సుధామ

అమ్ముకొని జీవించాలనుకోవడం లేదు.
వెర్రిగొడ్డువలె—
పిరికిపందలా పారిపోవాలనుకోవడం లేదు
సంపాదన కోసమని దేశ కర్తవ్యాన్ని
విస్మరించి—

ఈ దేశంలో పుట్టి పెరిగి
ఈ దేశసౌకర్యాలతో చదివి
ఈ దేశంలోనే జీవితోత్పాదనకు
ముడిసరుకులు సేకరించుకొని
ఈ దేశంలో తీర్చవలసిన అవసరాలు తీర్చకుండా—
పరదేశాలకు పరుగు తీయడంలేదు.
నాకు తెలుసు
మనవద్ద ఆత్మహత్యలు చేసుకొన్న అన్నయ్యల
సంగతి
మనవద్ద జీవితాలను నిష్ప్రయోజనం
చేసుకొన్న తమ్ముల సంగతి
నాకు తెలుసు
మేధావి ఈ దేశంలో ఎలా బతౌతున్నాడో?
నాకు తెలుసు
ఈ బూర్జువా వర్గపథకపు మర్రివిత్తనం
వృక్షమై తనఊడలను పరచుకొంటుందని
వెర్రిప్రజలు మర్రివిత్తనాన్నే చూస్తున్నారు.
నాకు తెలుసు

మేం

నాగినేని భాస్కరరావు

ఆశల అంచులమీదకి
ఇందాకనే కదూ...

మరేమిటి ? ఇదేమిటి ?
సభముగిసి అంతా వెళ్ళిపోయాక
భవితవ్యానికి ప్రతీకలయిన పిల్లవాడు
దారిద్ర్యం రూపుగొన్న నల్లవాడు
ఈ నీడక్రిందే
బురదతో కలిసిన తీపిబూందీ ముక్కని
ఆవురావురుగా,
దోపిడీ బారినుండి తప్పించుకునేందుకు
తడబడుతున్న అమాయకునిలా
నలువైపులకూ చూస్తూ
ఆశగా, ఆకలిగా...

ఇదేమిటి ? ఇదేమిటి ?
ఇక్కడ ఇటువైపు...అల్లంతలో
గుండె లోతుల్లో
గుప్పిట చీకట్లో దగ్గుతున్న రక్తం.
గజిబిజి జీవితంలో ఎన్నో మజిలీలోనో
ఎక్కడికక్కడే రోగంతో తూలిపోతున్న ఆ రూపం
ఆరోగ్యానికి సింబల్‌గా...

అరెరే...మళ్ళీ...మరో అధికారి పశువుతొక్కిళ్ళలో
నలిగిపోతున్న కసువు ఆ శిశువు——

సుధామ

20

భవిష్యత్తులో అదే వటవృక్ష మౌతుందని
గ్రహించిన వర్గంవాళ్ళు ఏమౌతున్నారో.
అందుకే
నీలాంటివాళ్ళు దేశానికవసరం.
నీక్కనిపించలేదూ—
దేశంనిండా తగిన వైద్యంలేని రోగులు
జనరల్ ఆస్పత్రులలో క్యూల్లో
కొట్టుకొంటున్న రోగులు
జనరల్ ఆస్పత్రుల బయట అడుక్కొంటున్న
రోగులు
రోగుల్ని పట్టి పీడిస్తున్న జలగలు
రోగాల్ని పంచిపెడ్తున్న కలుగులు
రోగాలకు తాయెత్తులిచ్చి
మంత్రాలువేస్తున్న తులువలు.
నీకు విన్పించడంలేదూ !
దేశంలో రుగ్మతవేసిన పొలికేక.

ప్రియమైన మిత్రమా !
నీవలా చూడు—
నీకోసం ఎదురుచూస్తున్న పారిశ్రామిక సంస్థలు
నీకోసం ఎదురుచూస్తున్న కార్మికులు
నీకోసం కనిపెట్టుకున్న ప్రజలు.
అటు చూడు—
నీ సలహాకోసం వచ్చిన రైతులు

మేం

నాగినేని భాస్కరరావు

ఉంగలు చుట్టుకుంటున్న ప్రేగుల్లో
పాగుతున్న ఆకలి
పాములా బుసకొడుతూంటే—
పొట్టమీద చెయ్యిపెట్టుకుని
పైసకోసం, పిడికెడు బువ్వకోసం
చేయి చాచినందులకు
'గరీబీ హటావో' చాచి తన్నిందా ?

అయ్యో ! అయ్యో !
ఏమిటిలా నల్గడలా — డొళ్ళయిన డొక్కలతో
నడుస్తున్న శవాల్లా, తెగిపోయిన తీగెల్లా
పగిలి చిట్లిన చీకటిలా, ఆర్తిదేవి మూర్తుల్లా
కేవలం ఊపిరిఊడల్లా, అశ్రుకణగణంగా
ఎవరువీరు ? ఎవరువీరు ?
నావారే ! నావారే !
పాతికేళ్ళ ఎదుగుడులో
నిజంగా జారిపోయిన నా నాడులే!
నాయకుల ప్రసంగాల ప్లాస్టిక్ వెన్నెముకతోనా
నే నింతకాలం నిటారుగా ఉన్నాననుకుంటున్నది ?

అయ్యో ! అయ్యో !
శ్రకికట్టి, చాలాపైకి ఎగరేసి, కబుర్లగాలితో
ఉద్వేగానందపు రెపరెపల్లో తోసేసి
వాస్తవాన్ని, నా నీడలోనే నాశనమౌతున్న నన్ను

సుధామ

నీ సేవలవసరమైన పాడుబడ్డ పొలాలు
నీకోసం, నీ చికిత్సకోసం
పతులూ, పశువులూ నిలిచిఉన్నాయి.
ఇటు చూడు—
నీ నమూనాకోసం ప్రాజెక్టులు
నీ ప్రణాళిక కోసం గ్రామగ్రామాలు
నీవు మళ్ళించవలసిన నదీనదాలు
నీవు నిర్మించాల్సిన రాజమార్గాలు, రైలుమార్గాలు
ఎన్నని చెప్పను ?
మిత్రమా !
నీ శాస్త్రపరిశోధనలు అమూల్యం
నీకోసం, నీవాళ్ళకోసం, నీ దేశంకోసం
శ్రమించాల్సిన బాధ్యత నీది.
నీకు శక్తివుంది
ఆ శక్తితో
అభివృద్ధి చెందవలసిన దేశాన్ని
ముందుకు నడిపించాలి
అందుకు వచ్చిన ప్రతిఅవకాశాన్ని అందుకో !
కేవలం ప్రభుత్వాన్ని తిడుతూ కూర్చోకు.
ప్రజలున్నారు — కొంత అమాయకులు
ప్రజానాయకులున్నారు — కొంత స్వార్థపరులు
స్వచ్ఛంద సేవకులున్నారు —
కొంత నిస్పృహచెందినవారు

నాగినేని భాస్కరరావు

ఆక్సిజన్ గొట్టాలకోసం తన్నుకుంటున్న
నా ప్రాణాన్ని,
నాకు తెలియకుండా. ఇలా మత్తులో
ముంచేశారా నన్ను
దొంగలు...దొంగలు...వంచకులు
అధికారపు అజగరాలు, విషపన్నగాలు !
ఇదా ఇప్పటి నేతృత్వం ?

ఎవడు వాడు ?...
ఒరేయ్ !—
అక్కడే ఆగు.
ఏటేటా పెట్టే తద్దినంలా
ఎందుకీ అపసవ్యపు ఉత్సవం ?

ఎత్తుగా నన్ను ఎగరేసేసి
మత్తుగా నువ్వు త్రాగేసి
చేస్తున్న మానభంగాలకు,
చేయికున్న ఘోర కృత్యాలకు
ఇక పులిస్టాప్.

ఇన్నాళ్లూ నువ్వుచెప్పినదంతా నిజమని నమ్మాను
గుడ్డిగా సంతసాలు చేశాను, సంతకాలు చేశాను.

ఇప్పుడు నాకు పాతికేళ్లు కదూ !

సుధామ

22 యువకులున్నారు — కొంత అనుభవం లేనివారు
అందుకే —
డాక్టర్ !
సైంటిస్ట్ !
ఇంజనీర్ !
టెక్నీషియన్ !
వ్యవసాయ శాస్త్రవేత్తా !
అణుశాస్త్రవేత్తా !
రాజకీయ వేత్తా !
మేధావీ !
మీరు వెళ్ళకండి ! డబ్బుకోసం
విదేశాలకు వెళ్ళకండి !
మీ దేశాన్ని విడిచి
మీ దగాపడ్డ సమాజాన్నివిడిచి — వెళ్ళకండి !
మీ స్వార్థంకోసం పరదేశాలు వెళ్ళకండి !
మీ తెలివితేటలమీద,
కార్యనిర్వహణా సామర్థ్యంమీద
మీకు నమ్మకముంటే
ముందు మీరున్న సమాజానికి, దేశానికి
మీ బాధ్యత నెరవేర్చండి.

శవప్రాయమైన అభిప్రాయాలున్న
వృద్ధతరాన్ని మన్నించి

నాగినేని భాస్కరరావు

వయసులోని ఉద్రేకం ఇంక చూర్దుపుగాని
అణగారిన శకుల్లో పుట్టే కొత్తజీవం,
ఈ ఆకలికి — దరిద్రానికి — ఈ జాతి పతనానికి
ప్రజల్లో మౌఢ్యానికి — కారణమైన నీకు
ఈ తరం కళ్ళల్లోంచి పొడుచుకొచ్చే
సూర్యకిరణాలకి,
ఈ కన్నీటి సముద్రంమీదనే లేచే చైతన్యలహరికి,
సిద్ధపడు .

నేను పతాకను
ఇకపై స్వాతంత్ర్యానికే కాదు
జన చైతన్యానికే ప్రతీకను
ఇగురువేసిన కొత్త చిగుళ్ళలో,
ఎరుపెక్కిన నీటిలో, ఎదచేతన నిండిన నోటిలో,
విద్యుత్స్వవ వాణిలో,
ప్రజావిలువల్లో, వారి కంటివెలుగుల్లో,
పండేవిప్లవంలో, మండే అహస్కరుల్లో
ఎదుగుతూ ఎగురుతా నింక.

ఓ ! నా వారసత్వమా !
నాకు ప్రాణంపోసి, నీకు ప్రాణం పోసుకునేందుకు
నీ వింక లేచి నిలబడు — నిలబడి తిరుగబడు
తిరుగబడి నిలు. *

(స్రవంతి, నవంబర్' 1972)

సుధామ

23 జనసమాజ విజ్ఞానంలో పాలు పంచుకోండి
జాతీయసమస్యలను పరిష్కరించండి—
ఆ తరువాతే అంతర్జాతీయ సమస్యలు.
ఇదే నా వాదన
ఇదే నా ఆవేదన * (30–6–1974)

# నడక

వాడు నడుస్తాడు
ముందుకుపరుగిడే రైలుబండిలా — వాడు.
వీడు — మరొకడు, వీడూ నడుస్తాడు
కాని—
వెనక్కునడిచే రైలుబండిలా — వీడు.
వీళ్ళనడక ఎలావుంది ? ఎక్కడకు ?
జీవితం రైలు ఇంజనుకు
అనుభవాల పెట్టెలు తగిలించుకొని
చేతలు, కూతలు పట్టాలమీద
అవకాశం ప్రతిస్టేషనులో ఆగుతూ—
వీళ్ళనడక — మూటలుకొరకే.
"అయ్యా ! వీళ్లెవరు ?"
ఆర్యా ! వీళ్లు—
తొంభైశాతం తెలుగుకవుల ప్రతినిధులు *

(1–9–1974)

నాగినేని భాస్కరరావు

# పుల్లగీయాలి

చిన్నదే మంట — అలాగని చెయ్యిపెడితే తంటా
అణువయినా విప్లవపుపంట.
మినీలోని మెనీ మీకు తెలుసు
తృణమయినా—వ్రణం మంట

అలాగని
అంతర్గత జ్వాలలను
హృదయపు అగ్గిపెట్టెలో పెట్టుకు తిరుగకు
ఎప్పుడైనా ప్రదర్శించాల్సొస్తే
ఏ క్షణంలో పుల్లగీసినా
ఎదుటివాడి సున్నితమయిన గుండె
అంటుకుంటుంది

పొగ త్రాగరాదు.
మంటలు రేపరాదు.
మినీ విప్లవాల
అగ్గిపుల్లలు కావాలి
గీయాల్సిన చోటనే
పుల్లగీయాలి. *

(జ్వాల, 19–6–1970)

సుధామ

# దేవుడు

దొరలూ, దొంగలూ
నమ్ముతున్న దేవుడు.
దొంగతనానికి, ధర్మకార్యానికి
ఒకే మోతాదులో లంచం పుచ్చుకునే దేవుడు.
నిస్వార్థసేవకి, స్వార్థపరత్వానికి
ఒకేచోట ఒకేపీట చూపించే దేవుడు.

పాపభీతితో పామరులు,
బ్రతుకుతెరువు కోసం పండితులు
దండాలుపెట్టే దేవుడు.
సృష్టికి, ప్రతిసృష్టికి
భక్తికి, ముక్తికి, శక్తికి
ప్రదాతగా చెప్పబడ్డ దేవుడు.
దుష్టశిక్షణలో, శిష్టరక్షణలో
సమర్థుడని పురాణాల్లో స్తుతింపబడ్డ దేవుడు.

జరుగుతున్న అక్రమాలు, అన్యాయాలు
చూడకుండ
గర్భగుడిలో జడమైపోయిన దేవుడు.
శాస్త్రవిజ్ఞానానికి, శస్త్రచికిత్సలకు
శాస్త్రీయ ఆలోచనలకు, తర్కవితర్కాలకు

నాగినేని భాస్కరరావు

# గరీబీ దేవుడు

**ఆకాశం కంబళి నిండా చుక్కలకన్నాలు**
**కప్పుకున్న పేదవాడెవ్వడు ?**
నీ దేవుడు కాదుకదా !?...

ముడుపుల వాగ్దానాలతో వరాలెన్నో పొరుకుని
నెత్తిబొచ్చు మాత్రం వాడిముఖాన కొట్టి
నీ అవసరాల కన్నీళ్ళు తుడవడానికి
వాణ్ణి పనిమనిషిలా వాడుకుని
నీ ఆనందంలో మాత్రం
వాడికి పస్తులే ఉంచి
వాడినీ, వాడిజీవితాన్నీ మాత్రం కొండెక్కించి
నీ ముంగిటకు తనంతతాను రాలేకుండా
తనగడపవద్దే
తలకు తగిలేలా గంటకొట్టి
కేవలం మంత్రాలకబుర్లు చెప్పి
గర్భగదిలో బంధించి
ఆలయాన్ని వాడికి జైలుచేసి
అధికారం నీదేనని
వాడినాకాశానికి పంపించినట్టున్నావు
ఉదయం మండేది సూర్యుడుకాదు
వాడి కడుపు

**సుధామ**

**25 కరిగి కరిగి తరిగిపోయిన దేవుడు**
**దేవాలయాలముందు, అన్నసత్రాలముందు**
**రాగుల్నీ, రోగుల్నీ**
కామకల్ని బొడ్లో దోపుకునే అర్చకుల్నీ
చూడలేని కబోది దేవుడు
కొందరికి రాముడు, కొందరికి కాముడు
అందరికీ అయోమయం దేవుడు
కొందరికి అయ్యో ! మాయదేవుడు *
(20–5–1971)

# పాడుబడ్డ బావి

అదొక పాడుబడ్డ బావి
దాన్ని త్రవ్వి పాతికేళ్ళు
ఆ బావిని త్రవ్వకముందు,
త్రవ్వేటప్పుడు అది ఎందరో బలిగొంది

నిజానికి జరిగిందిది—
బావి త్రవ్వడానికి కావాల్సిన భూమికి
దాని ఆక్రమణదారులకు,
అసలు హక్కుదారులకు—
మధ్య జరిగిన యుద్ధంలోని మరణాలవి
మొత్తానికి హక్కుదారులు గెల్చారు
బావిని త్రవ్వారు.

**నాగినేని భాస్కరరావు**

శాంతి నెలవంక—
విరిగిన వాడి వెన్నెముక
నీ దేవుడు కాదుకదా !... *

(చుక్కాని 22–9–1973)

# ఈజాతి చరిత్ర చూస్తే ...

కులతత్వం తన్నుకుంటున్న వేళ్ళు
మతతత్వం వేసుకుంటున్న చిగుళ్ళు
మరో గ్రహంలో అడుగెట్టే
అపురూప సాహసానికిసైతం
తిరగవేయాల్సిన పంచాంగాలు
అతడిక్కడి మనిషి
అతడి దీ జాతి

గుండె మార్పిడీకి సైతం
స్వయం వర్ణంలోంచి కావాలి
తనకులస్థుడి గుండే దక్కాలి
రక్తం ఒకటే అయినా
గ్రూపులు వేరు—
కులాల వారీగా
దేవుడు ఒక్కడే అయినా
మతాలు వేరు—
గుడ్డితనం భారీగా,

సుధామ

దానినుండి స్వేచ్ఛగా జలాలను
ప్రజలు తోడుకున్నారు, వాడుకున్నారు
కాని కొంత కాలానికి—
ఆ బావి రక్షణదారుల చేతుల్లో పాడుబడింది
'బాగుచేస్తాం' 'బాగుచేస్తాం'
అని అంటున్నారు తప్ప
చేయడంలేదు
ప్రజలకు స్వేచ్ఛగా స్వచ్ఛమైన
జలాలు అందడంలేదు

"ఓహోహో !
పలుగూ, పారా పట్టండి
పూడిక తీసేద్దాం" అంటూ
కొందరు యువకులు ప్రయత్నించారు

అయితే రక్షణదారులు
పారిశుద్ధ్య పద్ధతులతో తమఇండ్లకు
పంపుసెట్లు పెట్టుకున్నారు.
తమస్వార్థం చూసుకున్నారు

ఎప్పటినుండో బావినీరు బాగుండటంలేదు
అనేక చెత్తాచెదారం పడి
అనారోగ్యకరంగా బావినీరు
తోడుకోవడానికి సౌకర్యాలు అధ్వాన్నం

మేం

నాగినేని భాస్కరరావు

అతడిక్కడి మనిషి
అతడిదీ జాతి

విజ్ఞానం ఎంత ఎదిగిపోయినా
బొమ్మ మడి కట్టుకుంటుంది
అస్పృశ్యతా నివారణ వివేచన
అస్పృశ్యంగానే ఉండిపోతుంది
వేళ్ళు లావెక్కుతాయి
చిగుళ్ళు చిద్విలాసంగా నవ్వుతాయి

అర్థరూపాయ్ సాముద్రికవేత్తలు
అరవై వేలమంది వున్నారు
అందుకనే
అతడిక్కడి మనిషి
అతడిదీ జాతి
ఇదే అతని పురోగతి!

ఈ జాతి చరిత్ర చూస్తే...
అన్నీ కులాల పుటలే!
మతం పేరిట మారణహోమాల కథలే!
ఇక్కడిమనిషిని చూస్తే...
అతడు—
చట్టాలకు బిగిసినవాడు
గిరుల్లో దాగినవాడు

సుధామ



అయినా—
ఈ బావి త్రవ్వి పాతికేళ్ళని
పండుగ జరుపుతున్నారు.
పూర్తిగా పడిపోకుండా వాళ్ళచేతుల్లో
పాతికేళ్ళు నిలువగల్గినందుకు కాబోలు.
రజతోత్సవం జరిపికూడా,
బావిని బాగుచేయకపోతే
భావిలో అది కూలకతప్పదు.
అందుకే—
మనం జాగ్రత్తపడక తప్పదు! *

(10—8—1972)

# జ్ఞానం

అజ్ఞానాన్ని చూసి
నవ్వి అవివేకివి కాకు.

అజ్ఞానాన్ని చూసి
జాలిపడి అసమర్థుడివికాకు.

అజ్ఞానాన్ని చూసి
అసహ్యించి అహంకారివి కాకు.

జ్ఞాన సముద్రం వైపు
పరుగిడే — నదుల్ని,

నాగినేని భాస్కరరావు

సంకుచిత మానసంతో
సంఘాన్ని నెడుతున్నవాడు *

(హారతి మాసపత్రిక, జూన్ 1971)

# కన్నీటికి జ్ఞానం లేదు

కనుకొలకుల పొలాల మీదుగా పారితే
అక్కడెక్కడో జాలిపంట పండుతుందని, పండాలని
దీని అవివేకం

సమస్యలను మథిస్తే పుట్టే
అమృతాన్ననుకుని గుండెల్ని కోస్తుంది.
ఎన్నో ప్రశ్నలకు దొరకని సమాధానంగా
భయానికి, బాధకు సంకేతంగా—నిలబడి
తాను తాత్వికతకూ వేదాంతానికీ వైజయంతికనని
తలపోస్తుంది.

బాధపడగల హృదయమే ప్రేమిస్తుందనీ,
ఎన్ని చుక్కలుగా రాలితే
అన్ని ముత్యాలు విలసిల్లుతాయనీ,
దేవుడికీ మనిషికీ మధ్య చిక్కుపడిన అగాధాల
పొరల్ని
కరిగించి
కాలంలో వారిద్దరికీ కరచాలనం చేయిస్తాననీ
దాని నమ్మకం!

సుధామ



ఉపనదుల్ని,
అంతకన్నా చిన్న వాగుల్ని, పరుల్ని
తృణీకరించకు!
పండ్లుగా సాగుతున్నది
బ్రతుకు సత్యాన్వేషణే.
పండ్లుగా సాగుతుంది—
అవివేకించిన, అహంకరించిన
అసమర్థనీయ జ్ఞానంపై
కళ్ళు తెరిచి, గళం విప్పిన హేతువాదపు
మెరుపుదాడి!

(10–1–1974)

# ఏళ్లు

సూక్తి వెయ్యేళ్ళు
ఆయుష్షు నూరేళ్ళు
అస్థిత్వం అరవై యేళ్ళు
నిద్ర నలభై ఏళ్ళు
నిస్తేజం పాతికేళ్ళు
ఆలోచన ఇరవై ఏళ్ళు
అజ్ఞానం అయిదేళ్ళు
అనుభవం నాలుగేళ్ళు
భక్తి మూడేళ్ళు

నాగినేని భాస్కరరావు

కాపీ అది
అసమర్థతకు సమర్థతనిచ్చి
అవివేకానికి అంతస్తులను పెంచి
సాటివాడి అంచనాలలో
'పిరికి' అనే బిరుదుని ప్రదానం చేయిస్తుంది
నీకూ, నిరాశా నిస్పృహాల నిట్టూర్పులకూ
తార్పుడుకత్తెగా వ్యవహరిస్తుంది
ఎపుడు, ఎందుకు, ఎక్కడ, ఎలా పుట్టాలో
పుట్టి ఏం సాధించాలో, ఏం సాగించాలో
తెలియకనే పుడుతూ
గుండెల్లోనో, కళ్ళల్లోనో –
లేక
చేతిగుడ్డలోనో, చొక్కా అంచులోనో, చీర
చెరగులోనో

పుట్టిన ప్రతిసారీ ఐక్యమై
మరో జన్మకు సిద్ధమౌతూండడం
ఎదురు చూస్తూండడం తప్ప
ఊహూఁ ... కన్నీటికి జ్ఞానంలేదు.

అందుకే
దాన్ని దరిజేర్చకు, దాని దరి జేరకు
నీ చైతన్య ఆశయ జ్వాలను దానితో చల్లార్చకు
దాని ఊసెత్తకు. *

(20–2–1972)

సుధామ

29 శక్తి రెండేళ్ళ
కరువు ప్రతియేడూ *

(16–9–1974)

# సెక్యులరిజం

నేను
భుజాలు జారిపోయిన ఏకాకిని
జాకాలకు, కాకాలకు, పరమతప్రేతాలకు
సంకుచిత భావాలకు తొత్తయి
నడుం విరిగి లేవలేని నిర్భాగ్యుణ్ణి
నిజానికి నేను గొప్పవాణ్ణి
గొప్పవాళ్ళకే గొప్పవాణ్ణి.

నేను
గర్రుగర్రుమని అరచే నిరుపేదల ప్రేవులమధ్య
మెసెంటరీలా (Mesentery)
దేశమతాల మధ్య మెలికలు తిరిగిపోయాను
ఏ ఎండకా గొడుగట
మరివానకో?
ఎండవానలకు ఎండి తడిసి
గండిపడ్డ గుండెతో
కొనూపిరి నీడల్లోకి పడుతూ, లేస్తూ
పరుగెడుతున్నాను పరుగెడుతున్నాను
నేను.



నాగినేని భాస్కరరావు

# నేను

పరదాస్య శృంఖలాల్లో నుండి
పరితాపపు పంజరాల్లోనుండి
దిగుళ్ళ నుండి
పగుళ్ళ నుండి
విడివడి
వినువీధులకు ఎగబడి
శాంతివెన్నెలను పుక్కిలించి
కాంతివంతంగా దిక్కులుంచి
ఎగురుతూ ఎదుగుతున్నాననుకున్నాను.

నా నాయకుల నాలుకల
జారుడు బండల మీదనుండి
పేదల ఎండిన గుండెల
పగుళ్ళలోకి
దిగుళ్ళలోకి
పరితాపపు పంజరాల్లోకి
దారిద్ర్యపు శృంఖలాల్లోకి
దిగబడి
పాతాళంవైపుకు జారిపడి
జీవులవేదనా జీవనదుల్లో కలిసి
దిక్కులేని తనంతో వెలసి

సుధామ

30 నా దేశంలో
నన్ను కాదని నాకత్తి పెట్టి
నా గొంతుకోసేవాడెవ్వడు?
వాడు తిన్నింటి వాసాలు లెక్కపెట్టే రకమా?
తల్లి రొమ్మును గుద్దే
ఆలి తాడును తెంపే
ఉన్మాద కృతఘ్న పైశాచమా?
వాడెవడయినా సరే
వాడి భాష, వాడి బట్ట ఏదైనా సరే
వాడి గళం, వాడికలం
నా జోలికి రావద్దు
నా మానాన నన్ను బ్రతుకనిస్తే చాలు
అని అరచి అరచి చెప్పాను.
నా సంస్కృతీ మందిరంలోకి
వాడి భావాల గుర్రాలను నిర్బంధంగా
పీడించి తోలొద్దన్నాను
నా మాట నీ బాట కడ్డమా?
ఐతే నామాట నా నోటనే వుంటుంది
కాని —
నీ చేత నా జాతి కడ్డమైందన్నాను.
మరి!
గోహత్యా నివారణా నినాదాలు
నా చెవులకు ఇంకా సోకుతుండగనే.

నాగినేని భాస్కరరావు

[illegible]
[illegible]
ఉన్నానమైనా [illegible]

స్వాతంత్ర్యం నా పేరు
భారతం నా ఊరు.

* (ఆంధ్రప్రభ వారపత్రిక 16–8–72)

## ఎక్స్‌రే

ఇంకిపోయిన అశ్రుకణాలకు
కృత్రిమపు కాగితం గులాబీవంటి పెదవినవ్వుకు
చింతలతో చివికిపోయిన మనస్సుకు
బీటలుపడిన ఆశా ఉషస్సుకు
ఎక్స్‌రే తీసి చెప్పు.
కారణాల వ్రణాలకు శస్త్రచికిత్స చెప్పు.

ఎక్కడ ఎలా చైతన్యం చెదరిపోయిందో
ఎందుకు ఎలా కారుణ్యం కమిలిపోయిందో
ఏ చీకటి గదిలో ఎదను బంధించవలసి వచ్చిందో
ఊపిరితిత్తులు వెక్కివెక్కి ఏడుస్తుంటే
గుండెను అదుముతూ
ఎందుకిలా యంత్రాన్ని
ఎందుకిలా యంత్రాంగాన్ని

సుధామ

ఒకచోట
పసిబిడ్డమీద చిందిన
నా నెత్తురు తడి ఆరకముందే
మరో చోట —
నా కుటుంబం మీద
నా కళ్ళముందు
ఈ కాలయముల కుళ్లుకళ్లు
పడి భస్మీపటలం చేసాయి.
నా ఇంటిమీద అరుణవర్ణ జ్యోతులు
నా వొంటిమీద రుధిరధార తిలకాలు
నా కంటిలో చితికిపోయిన లెన్సులు
నా తుంటిలోపల ఆస్టియోమలేషియా
(Osteomalacia)

అయినా
చలించలేదు నేను
చలించబోను మరిక
కానీ
మళ్ళీ ఒక్కసారి చెప్తున్నా
నా మాటగా చెప్పుకుంటున్నా
అన్ని జాతులూ, అన్ని మతాలూ
పేర్లలో, సిద్ధాంతాలలో వేరు
అయినా బాధలేదు —
అన్నింటి గమ్యస్థానం ఒక్కటే

మేం

వాగినేని భాస్కరరావు

పని చేయించాల్సి వచ్చింది
ఎక్స్‌రేకు కారణం చెప్పు
ఎక్స్‌రే తీసి చెప్పు
నేటి దేశం స్థితికి, ఈ దేశం దేహం స్థితికి
సమస్యాకారణాల వ్రణాలకు
శస్త్ర చికిత్స చెప్పు.

* (ఆంధ్ర పత్రిక 20–8–1971)

# గెరిల్లా సూర్యుడు

ఒక చక్కని అమాయికకన్య శశికి
వందల నక్షత్రరాకాసులు
కామంతో కనులుగీటి
మీదపడి మచ్చతెస్తే
అది రాత్రి.

ఆ రాత్రి మంచం క్రింద
పశ్చిమం కొండల కుంపట్లో
కనిపించని మబ్బుల బూడిద కింద
ఓ గెరిల్లా నిప్పురవ్వ లా దాగి
రాజుకొని రాజుకొని
రాకాసుల గుండెల్లో
కోట్ల వెలుగుకిరణాల కత్తులుగుచ్చి
ఆ రక్తాన్ని వెలుగుల్లో వెదజల్లుకుంటూ

ఆ సత్యం తెలుసుకుంటే చాలు
అందరి జీవితం, శరీరం,
ఆ శరీరధర్మాలూ ఒక్కటే
ఆ మాత్రం గుర్తిస్తే చాలు

నన్ను గౌరవించమని అనడంలేదు
నిన్ను చెడిపోమని కోరడంలేదు
నీవు చెడిపోవద్దు
నన్ను చెరుపవద్దు
నా ఉప్పుతింటూ
నా గాలి పీలుస్తూ
నా గడ్డమీద, నానడ్డిమీద
స్వారీ చెయ్యొద్దు.
మనందరం ఒక్క సీమలో ఉన్నాం
ఒక్క మాటకు కట్టుబడదాం
అదే సెక్యులరిజం. *

(23–9–1970)

# నిర్వీర్యం

ఇల్లు తాత కట్టించాడు
పొలం నాన్న కొన్నాడు
చదువుకు మామ డబ్బిచ్చాడు
ఉద్యోగం బావమరది యిప్పించాడు

విప్లవ ప్రభాత గీతాలాపంతో
భూమివైపు పరిగెత్తుకొస్తే
అది ఉదయం
ఆ గెరిల్లాశూరుడు సూర్యుడు. *

(కృష్ణాపత్రిక 1–12–73)

## చెమటవర్షం

ఆకాశం పొలంలో
సూర్యచంద్రులను కాడెద్దులుగాకట్టి—దున్ని
నక్షత్రాల విత్తనాలు జల్లి
వెలుగుపంటలు పండిస్తున్నప్పుడు
మబ్బు కర్షకుడు రాల్చిన ఘర్మజలం — వర్షం.

శ్రమజీవి స్వేదంతో
భూమిపునీతమౌతుంది తప్ప
దేవుడెప్పుడూఅధికారే
అధికారినే దేవుడు దేవుడంటాం
దేవుడే కుట్రదారుడై
శ్రమజీవిని కాల్చుకుతింటే
ఘర్మజలం మాయమౌతుంది
భూమి పగిలి బీటలు వేస్తుంది.

కష్టజీవి కట్టై అవుతే
స్వేదమెక్కడ ? రుధిరమెక్కడ — ఒడ్చడానికి.

సుధాప

33 పిల్లల్ని పెళ్లాం కోసేంచి
అలా తాను.

(17–6 74)

## శశికళలు

నిత్యం భత్యం వెదుక్కునేశశికి
నెలకు పదిహేను రోజులు అర్థాకలి బ్రతుకు
చుక్కల వెక్కిరింతలో మరీ చిక్కి
కలువభామల విరహాన్ని కవులకొదిలేస్తాడు.

ఎంత 'మస్కా' కొట్టినా వెలుగుజేడు వినడు
వెన్నెల భట్రాజుకు తన వెలుగుకోటా పెంచడు
పైగా మధ్యలో—
అమెరికా, రష్యావాళ్ళ దాడులు.
అయినా —
మిగిలిన రోజులు కొంత దర్జా బ్రతుకు
చుక్కల్ని పరిహసించి, కలువల్ని కౌగలిస్తాడు
మారుతిని దువ్వి
కామునితో కదలివచ్చి
మనుషుల మధ్య మరులు రేపుతాడు
ప్రేమజంటల విహార ప్రాంగణంలోదూరి నవ్వుతాడు
సముద్రం బల్లమీద పడి దొర్లుతాడు.
ధనవంతుల ప్రాపకం, పేదలపై అధికారం —
ఈ రెండింటికీ

వేం

నాగినేని భాస్కరరావు

స్థలంఎక్కడ ? సవారీమోతఎక్కడ
అన్యాయంచేసిన అధికారిని పూడ్చటానికి.

వృష్టి — శ్రమజీవి సృష్టి
అనావృష్టి — వంచకుని దిష్టి
అతివృష్టి — రుధిరవర్షమై
ప్రక్షాళితంచేయాలి వర్తమానచక్రాన్ని.
చేయాలి శ్రామిక భవిష్యత్ప్రతిసృష్టి. *

(చుక్కాని 27—10—73)

## వసంతానికో ఉత్తరం

నిన్ను అగ్గిపుల్లే అనుకుందాం
కవిత్వానికి ప్రేరణవే — కాదన్ను
కానీ గీసిగీసి కొత్త వెలుగుమందు ఊడినదానివి.
పోనీ సబ్బుబిళ్ళా అనుకుందాం —
తోమి తోమి అరిగి అరిగి
పలచబడ్డ వస్తువ్వి.
హారతిపళ్ళెం అనుకోమంటావా ?
అభ్యంతరంలేదు.
కానీ ఉత్తేజపు కర్పూరం హరించుకుపోయిన
ఉత్తపళ్ళెనివి
పాతబడ్డ పెళ్ళానివి.
మరియింకా నిన్ను ఆలంబన చేసుకొని

సుధామ

మధ్య తరగతి జీవితం శరణాగతం.
రాత్రి, రవి — ఈ రెండిటికీ
శశి శరణాగతం
మధ్య తరగతికి లేదు స్వయంనిర్ణయం
శశికి లేదు స్వయంప్రకాశకం.
సంప్రదాయమూ, నవీనత్వమూ కాని
మధ్య తరగతితో
సమాజపురోగతికి బాటలు వేయలేం.
పగటి వెలుగూ, రాత్రి చీకటి కాని శశికాంతులలో
పట్టపగలు చేయగల పనులు చేయలేం.
ప్రగతిలేని మధ్యతరగతి బ్రతుకుగతులకు
ఏ మాత్రం తీసిపోనివి మార్పులేని శశికళలు *

(18—4—1973)

## ఇది పుష్పక విమానం

ఇది పుష్పక విమానం
రా సోదరా చోటుకోసం
ఇందులో ఒక్కరికే చోటున్నదిప్పుడు.
పదవిలేదని పెదవి విరువకు
గోలపెట్టకు, గొడవచేయకు
నా గుట్టు రట్టుల బట్టబయలు చేయక
రొమ్ము విరువక గమ్మున

నాగినేని భాస్కరరావు

ఏం కాయమంటావ్ వసంతం ?

'నీవు వెంట తెచ్చే కోకిల కూతలు
ఫ్యాక్టరీ సైరను సందడిలో
ఏం వినిపించుకోగలను ?
నీవు పండించే అందాలను
పెరగని నా కరువుభత్యంలో
తరగని ధరల ఆధిపత్యంలో
చీకాకుల శైత్యంలో
ఎలా మిళాయించుకోమంటావ్ ?

ఎప్పుడో రాత్రి వెన్నెలిస్తానని
పగలంతా ఎండలతోమాడ్చి
వడదెబ్బ తగిల్చి
మృత్యుముఖాన్ని నా కంటినీడల్లో
తోలుబొమ్మలుగా ఆడించే
ధనికస్వామి కోరవునువ్వు.
నా ఎన్నికలల ఫలితాలనో
ఎన్నికలఫలితంలా రూపుమాపి
పందిని నందిని చేయగల
ముసుగు తొత్తువులా వున్నావు నువ్వు
ఏడాదికో పేరు మార్చి—
కేవలం పార్టీలు మారుతున్న
నాయకమ్మన్యునిలా వుంది నీ తంతు

సుధామ.

38. రా సోదరా చోటు కోసం
ఇది పుష్పక విమానం.

ఒక్క పదిమంది శాసనసభ్యులు లేక
ఒక్క పదిమంది విధానసభ సభ్యులు లేక
కొన్ని ఆకారాలు —
నీదగ్గరుంటే చాలు —
స్ట్రైకులు చేయించనక్కరలేదు
నన్ను దుమ్మెత్తిపోయనక్కరలేదు
నమ్ము !
నీకోసమని దాచివుంచాను
నాకు చాలు నీకాస్త సపోర్టు
రా సోదరా చోటుకోసం
ఇది పుష్పకవిమానం.

కుడి ఎడమైతే పొరపాటు సుమా !
పదవి గుడిలో కుడి ఎడమ లొకటే!!
దిగులు చెందకు సోదరా!!!
కుడి ఎడమల కలిపే మాటలకాండమిది
రా సోదరా చోటు కోసం
ఇది పుష్పక విమానం.
గ్రాండ్ ఎలియన్స్ ఇది
నీవు చేరిన మనకు 'గ్రాండ్ సక్సెస్'

నాగినేని. భాస్కరరావు

మేం

పాత దొంగ ముఖానికే
కొత్త మేకప్ నీవంతు.

అభ్యుదయ కలాల సిరాలో పారుతూ
కవి సమయాల
అలంకరించుకున్న కళేబరంలా ఊరేగుతూ
మాట్లాడగల ప్రతిచవటకూ
కవిత్వానికి బాసటవౌతూ
కవిసమ్మేళనాల కాకాయితనం జరిపించుకుంటూ
కొత్త ఆశల పేరుతో
మంచివాళ్ళకు మోసగాడివౌతూ
కొత్తపీఠం ఎక్కి
తెలుగువాడి కాలఖర్మ చక్రానివై
డియర్ వసంతం
ప్రగతిని రాగ్ చేస్తున్న రోగ్‌వు నువ్వు
తిరోగామి నొసటి తిలకరేఖవు నువ్వు
వెనుక సదా వూగాడే తోకపిలకవు నువ్వు'

అందుకే — ఓ వసంతం
ఛీప్ మోస్ట్ కవితావస్తువా
మామూలైన అలవరసల ప్రసారాలకి భిన్నంగా
మత్తులకు గమ్మత్తులకు విభిన్నంగా
నీవు రాగానే
విరబూసే చెట్లలో

36 మన బ్రాండుకు ప్రజల గార్లాండ్సు తప్పవు
రా సోదరా చోటుకోసం
ఇది పుష్పక విమానం * (20–10–1970)

## సంచలన చిత్రం

సోషలిజం మార్కు వారు సమర్పించు
'ఆహా! ఓహో!' ప్రొడక్షన్సువారి
'స్వాహా! స్వాహా!' చిత్రం
నట సామ్రాట్, నటరత్న
నటకుటుంబ వినాయకరావు
నటించిన మహోజ్జ్వల చిత్రం
అందాల తార, ఆనంద ధార
ప్రేక్షక ప్రియతార సితార
అందించిన నటనా కానుకా పేటికే ఈ చిత్రం

అంగాంగ ప్రదర్శనాధీర, శృంగారరస కాబ్రే;
హాస్యనట చక్రవర్తి, వానర వారస
వంశ వృత్తి ప్రవీణ, పార్టీ మార్పుల్రావ్;
వాగ్వివాద శిరోమణి, వాచస్పతి
ప్రతినాయక సార్వభౌమ వాణీరమణ్రావ్;
అవకాశవాదసింహ స్వంత్రావ్;
అతివాద భయంకర, ప్రతినాయక మార్తాండ
ప్రగతివాద ప్రచండ విప్లవరావ్ ;

నేడు ఎర్రచివుళ్లు తలెత్తుతున్నాయి
అట్టి కావాలు పదలెత్తుతున్నాయి
ఈ మార్పును ఆహ్వానించు
నీలోనే మిళాయించు
పుంస్కోకిల కషాయకంఠం నుండి సైతం
చేదునిజాల ప్రబోధ గీతాలు ధ్వనించు *

(స్రవంతి, జూలై 1972)

# నాయకునికి నిత్య పూజ

సోషలిజం మూషికం మీద
లక్షప్రణాళికల కుడుములు తిని కూచుని
దాన్ని చంపేస్తున్నారు
ఎందుకంటే నీకెందునా తీసిపోరువీరు
అందుకే అనుక్షణం
నిన్ను కొలుస్తూనేవున్నాం మహానుభావా !

చంద్రుని చూసికాదు — నీవల్లే
అపహాస్య దరిద్రాల పాలవుతున్నాం దేవా !
నీకు నాలుగు చేతులున్నాయి
మా వాళ్ళకి నోళ్ళేకాని చేతులు లేవు
నీ పొట్టచూచి నవ్వేవాడు నేడు వెర్రివాడు
ఎందుకంటే — దాని స్వయం అభివృద్ధి

సుధామ

37 శీనోడు, శిక్కోడు, బక్కోడు
రామయ్యా, సోమయ్యా, కామయ్యాలు
పోటీపడి నటించిన మహోన్నత చిత్రం
జీవచిత్ర నిర్మాణంలో రికార్డు బ్రద్దలుకొట్టి
ప్రేక్షక హృదయాలను కదల్చిన
గొప్ప చిత్రం

నంజనగూడు పండ్లపొడి ప్రకటననుండి
నలిగిపోయిన న్యాయం వరకు
వాస్తవాలకు అద్దం పట్టిన సంచలన చిత్రం

మేం

'నా పౌరులారా !
నా హృదయసీమ వాసులారా !
భావిసమాజ స్థాపకులారా !
గతాన్ని త్రవ్వకండి
రాబోయే ఉజ్జ్వల భవిష్యత్తుకు
దారి — వర్తమానం — మన ముందున్నది
సామ్రాజ్యవాదశక్తుల నశింపుకు
నవసమాజ స్థాపన జరగాలి
అందుకు —
కాళ్ళూడినా, కళ్ళుపోయినా
వొళ్ళు చితికినా
ఆ ఆశయ సాధనకు కంకణం కట్టుకొన్నది
మా పార్టీ ఒక్కటే !

నాగినేని భాస్కరరావు

సంఖ్యాబలంతో
మాముందు తారట్లాడుతోంది నేడు

నీకు చెవులే పెద్దవి
మా వాళ్ళకి అన్నీ పెద్దవే ;
చెప్పడానికి, వినడానికి, చూడడానికి.
పాపం చేతులు మాత్రం
వక్షస్థల ఉద్యానవనంలో
ఒండొంటితో పెనవేసుకొని పోయి కదలవు.

నిన్నుచూచి నవ్విన నెలవంక గాడికిలా
వీళ్ళకూ వంకలూ, గోతులూ వున్నాయి ;
పెట్టడానికి, తీయడానికి.
నీవేదో దంతం విరగ్గొట్టుకున్నావటగా ?
ఉపన్యాసాల క్లైములో పళ్లు పటపటలాడిస్తూ
యింకా వీళ్లు ప్రయత్నాల్లో వున్నారు.
ఫలితాలకు ఆలస్యం అయితే
అన్యథా భావించకు

వీళ్ళూ విఘ్ననాయకులే !
విఘ్నహర్తవు నీవైతే మా వాళ్ళు విఘ్నకర్తలు.

పాలసంద్రంలోని ఇందిరకి
నువ్వు సాష్టాంగ దండప్రణామం చేశావా ?



ఇళ్ళు లేనివాళ్ళకు ఇళ్ళు
భూములు లేనివాళ్ళకు భూములు
నిరుద్యోగులకు ఉద్యోగాలు
ఇచ్చాం ! ఇస్తున్నాం! ! ఇస్తాం ! ! !
మన గాంధీజీ కలలుకన్న రామరాజ్యం —
మన నెహ్రూజీ ఆశించిన ప్రజారాజ్యం —
స్థాపనకే మా పాట్లు
అందుకే మాకు మీ ఓట్లు !
బోలో స్వాతంత్ర భారత్‌కు జై !
బోలో హమారా పార్టీకో జిందాబాద్ !
అలీన విధానానికి
అహింసా సిద్ధాంతానికి
ఆకలి రహిత రాజ్యానికి
మేం పెట్టింది పేరు
ఈ కుళ్ళు సమాజాన్ని చూడండి
ఈ కుష్ఠు వ్యవస్థను చూడండి
ఈ దుస్థితి పోవాలి
సుస్థితి రావాలి !
అందుకు మా ప్రభుత్వం నిలవాలి
నిలపాల్సింది మీరు
మీ కోసం మీరు శ్రమించండి
మీ బతుకే మా బతుకు
మన ఉజ్జ్వల భవిష్యత్తుకు పునాది మీరే వేయండి



మేం

నాగినేని భాస్కరరావు

[illegible]
మా వాళ్ళ యత్నాలు మాత్రం
నిజంగానే నవ్వు తెప్పిస్తాయి.

అయినా —
నీకు సంతృప్తిలేదు
ఏటేటా తొమ్మిరోజులా నీకు పూజల పాట ?
మావాళ్ళు చూడు —
అయిదేళ్ళకి ఒకేసారి
ఓట్లు సుష్టుగా భోంచేసి వెడతారు
మళ్ళా అడుగెట్టరు ఆ చోట.

అందుకే చిట్టితండ్రీ నా మాటవిను
నీకెందుకు చెప్పు ఈ పూజలు
ప్రత్యక్షవినాయకులు మాకు లేరూ !
దేవుడుతినలేడే — నాయకుడు తినేస్తాడే —
అందుకే వినాయకా!
అనుక్షణం నిన్ను కొలుస్తూనే వుంది
పాపం! ప్రజ.
చంద్రుడిని చూసికాదు
నీ వల్లే అపహాస్య దరిద్రాల పాలవుతున్నా
జరుపుతూనే వుంది నీకు నిత్యపూజ.
ఇవేళ అందుకే నిన్ను

సుధామ

[illegible] కట్టబోయే భవనం పేరే
జైహింద్!" ఇది వినాయకరావు ఉపవ్యాఖ్యం

"వద్దు ! నమ్మకండి!
దగా ! మోసం!
మీకోసం మేమున్నాం
ఫ్యూడల్ వ్యవస్థ పూడల్తో సహా
కలుషిత సమాజవృక్షాన్ని నరుకుతాం
నిర్భయ, నిస్సంకోచ, నిరుపేద రహిత
స్వేచ్ఛాసహిత సమసమాజాన్ని
స్థాపిద్దాం
రండి ! పదండి ముందుకు !
నిజం గ్రహించండి ! యిజాలను చెండండి !
భుజాలను కలపండి ! దొరతనాలనణచండి!
ఆలోచన తాళ్లతో అవకాశవాదుల బంధించండి
ఆచరణ యంత్రంతో ఆర్థికసమానతను
తయారుచేయండి
అందుకు మనమంతా ఒకటికావాలి
నిజం గ్రహించండి
నా ప్రియ సహజీవులారా !
గంజికి గింజలివ్వలేని
యిజాలను చెండండి
అప్రమత్తతతో వుండండి !

నాగినేని భాస్కరరావు

సోషలిజం మూషికాన్ని చంపకు అని ప్రార్థిస్తున్నా
నోళ్ళతో బాటు చేతలూ చూపమని అర్థిస్తున్నా *
(విశాలాంధ్ర 4–9–1970)



## జైత్రయాత్ర

ఈ సెప్టెంబర్ యిరవైమూడు
ఇన్నాళ్ళుగా ప్రభుత్వం పట్టించుకోని మనగోడు
వాళ్ళ కళ్ళు తెరిపించేలా
చెవులకు వినిపించేలా
బుద్ధి వికసించేలా
విన్నవిద్దాం, విప్పిచెపుదాం
వెయ్యి ముందడుగు
హృదయాల్లో కొండంతకోరికలు దాచుకుని
ఎదురు చూచుకుని
కనీస కోర్కెలేనా తీరక వాపోతున్న బ్రదరూ
పద ముందుకు నేడే—జైత్రయాత్ర ఈ నాడే

ఈ దోపిడీ దొరల ప్రభుత్వంలో
జోడెద్దులకు వేసిన మన వోట్లన్నీ
నాయకులు జోడెద్దుల్లా బలవడానికి కారణ భూతాలై
మన పాలిటి భూతాలై
వారు మన శనిదేవతలై, యమదూతలై
మనం నేర్చుకున్న చదువు, పుచ్చుకున్న పట్టా
అసమర్థమైన ప్రభుత్వం పోవాలంటే
మనమంతా ఏకంకావాలి !
సోషలిస్టు రాజ్యానికి
మనమంతా పూనుకోవాలి !
జైహింద్ !" ప్రతినాయక సార్వభౌమ
వాణీ రమణ్రావ్ వాక్ప్రవాహం

"మాటలు వినకండి
చేతలు కావాలండి
నా అనుంగు పీడిత, తాడిత జనులారా !
లేవండిక ! రా రండిక !
మన బ్రతుకుల మెరుగుకు
మిగిలిన ఆశాకిరణం—
సాయుధపోరాటం చేయండి
మీ రక్తం మరొకరికి సెంటా ?
మీ మాంసం మరొకరికి వంటా ?
వద్దు ! వద్దు !
మీరంతా బయటకు రండిక
తిరుగ బడండి !
చురకత్తుల ధరించండి !
తుపాకుల చేపట్టండి !
ద్రోహ సంఘం సమసేదాకా
ఎత్తిన చేతులు దించకండి !

[illegible] బిడ్డగానైనా [illegible]
కొన్ని లక్షల నిరుద్యోగుల ఆక్రందనలు
వినిపించుకోక
వారు కళ్ళు మూసుకు కూర్చుంటే
ఎన్నాళ్ళనిలా వేచి చూడాలి?
నిరుద్యోగులమై రోడ్లకు అంకితమైపోవాలి?
కమాన్ ఫ్రెండ్! జాయిన్ యిన్ జైత్రయాత్ర—

బ్రదర్! నడుస్తున్న నేస్తం!
చూస్తున్నావా ఆ బిల్డింగ్
అదే ఎంప్లాయ్ మెంట్ ఎక్స్ఛేంజ్.
చూడిదిగో! ఇక్కడ బోర్డు వ్రేలాడగట్టారు—
ఈ ఏడాది దీనిద్వారా అయ్యారట—
ఉద్యోగస్థులు ఈ నలుగురూ.
వహ్వారే! ఏం గర్వకారణం!?

ఒరేయ్! ఈ ఫోటోలో వీడిని చూశావా
యం. బి. బి. యస్. థర్డ్ క్లాసు
ఓ మార్కులో తప్పేవాడు
ఎవడో బాబు—'బాబ్బాబూ' అంటే బ్రతికించాడు
ఇంతకీ వీడెవరో తెలిదూ?
మినిస్టర్ గారి బామ్మరిది కొడుకుపెళ్ళాం తమ్ముడి
ఫ్రెండులే!

సుధామ

41 మీకందిన ఆయుధాలే
మీ కందించుము కడుపుకు మెతుకులు
మంచి మాటల మారదు సంఘమిప్పుడు

మందు తూటాల మారెదు సంఘమిప్పుడు

అన్నార్తులార !
అణగినజాతి సోదరులార !
మీలో మా రక్తం
మాలో మీ రక్తం
అంతా ఒకటి ! ఒ టి !
ఆర్థిక సమాన స్థితి

సాగాలిక సాయుధపోరాటం

వర్గరహిత సంఘానికి

సాగాలిక సాయుధ పోరాటం

సాయుధపోరాటం—వర్ధిల్లాలి !

విప్లవజ్వాలలు వ్యాపించాలి
ప్రగతిశీలశక్తులు సమకూరాలి
సాయుధ పోరాటం —
వర్ధిల్లాలి ! వర్ధిల్లాలి! — " విప్లవరావ్ ప్రగతిగీతం.

"హ్హా...హ్హా హ్హా
ఊం...ఊం...ఊ...ం...
రార మొగోడ రార...రార మొగోడరార...

మేం

నాగినేని భాస్కరరావు

అమాత్యుల బామ్మర్దులు ఎక్కితే ఎక్కనీ పీఠాలు
ఎంతకాలం ఇందరు నిరుద్యోగులకు బలిపీఠాలు?

బ్రదరూ!
నువ్వు ఫస్ట్‌క్లాస్ ఇంజనీర్‌వు కదూ!
కనీసం రోడ్డింజనైనా ఊడ్చే దిక్కులేక
అంతటి బరువును
గుండెల్లో ఎలా భరిస్తున్నావో కదా!
నువ్వు బియ్యేనా దోస్త్?
ధరణిలో న్యాయానికి బందోబస్తు
అందుకే ( B అంటే) బొత్తిగా
( A అంటే) అన్యాయం నువ్వు

ఫ్రెండూ! ఉండుండు—
అటునుంచి వస్తున్న
ఆ సోదర నిరుద్యోగ బృందాన్ని
ఇప్పుడే డిగ్రీలుచ్చుకుని
మనలో కలవవస్తున్న వాళ్ళని
మనలో కలవనివ్వు.

ఏమంటావ్....
నాన్న రిటైరయ్యి పింఛన్ అందుకునే వేళకి
నాలుగు డబ్బులతో
కుటుంబాన్ని ఆదుకుందామని ఆశించి

నీకు దమ్ముంటే ...ట్టే...య్యేహ్.........
డబ్బులుంటే ...ంటే...య్యాహ్ ...
మాంవో...మాంవో...మ్మావా...
ఊం...ఊం...ఊం...
ఊం...హుహు...హు"
అంగాంగ ప్రదర్శనధీర, శృంగార రసధార
కాబ్రే పరువం పిలుపులు.

కనబడ్డదాన్నల్లా హీరోలా ప్రయత్నించగా
ఫలించని ప్రేమాయణాన్ని వదిలిపెట్టి
ముందుకుసాగి మరోపార్టీని చేపట్టే
పార్టీ మార్పు ప్రలాప్ హాస్యనటన
ఆ తరువాత విషాదగీతం.
సుతార కోసం
వినాయకరావ్, వాణీ రమణ్రావ్‌ల పోరాటం

మధ్యలో —
విప్లవరావ్‌తో సుతార లేచిపోవటం
అప్పటి, వాళ్ళ నటనా కౌశల్యం.
స్వార్థం తారతో స్వతంత్రరావ్
తెరచాటు భాగోతం
అందుకు స్వార్థంతార చెప్పినట్లు
స్వతంత్రరావ్ గడ్డితినే తీరు—

**నాన్న పింఛన్ డబ్బుల్లోంచే నాలుగు డబ్బులు వాడుకుంటున్నావా!**

**ఔనుమరి. మరి గత్యంతరం ఏమిటి ?**

ఆ బ్రదర్ చూడు పదేళ్ళయింది ఎం. ఏ. పాసయ్యి
దొరకలేదు ఉద్యోగం, కనీసం మున్సిపాల్టీతో కలిసి
రోడ్లపై తీయడానికి గొయ్యి.

ఏమయ్యా చేస్తం !
నడవలేవా ? అదేం చాదస్తం
ఔనుసుమీ మన్నించు—(అయినా నడు)
నీ కాళ్ళెప్పుడో అరిగిపోయాయి
ఉద్యోగాలకోసం తిరిగి తిరిగి.
పద యువాళిది తేల్చాలి తేల్చేద్దాం.
ఈ జైత్రయాత్ర—నిరుద్యోగ పదాన్ని మాపాలి—
మాపేద్దాం.
ప్రభుత్వం నిద్దురలేవాలి—లేపేద్దాం.

ఛలో ! అడుగు వెయ్యి ముందుకు
వెయ్యి ! వెయ్యి ఏనుగుల బలంతో కేక
"ఉద్యోగంకావాలి—మీ ఉల్పామాటలు కావు"
చెయ్యి ఘీంకారం—
"సహించమిక సహించమిక అన్యాయం"
"మా చదువులు కాకూడదు వ్యర్థం
కల్పించండి అర్థం"

సుధామ

**[illegible]**
**[illegible]**
**[illegible] ప్రదర్శనలు,**

'గిదేందిర మవకర్మ
పైవోడు ఎప్పుడు కండ్లు తెరుస్తడో ? '
అంటూ ప్రశ్న లేసుకొని జవాబు దొరక్క
జీవాలు వెళ్ళబోస్తున్న రామయ్యలు —
"ఏవండోయ్ ఏనోడినని
తమ నోటికొచ్చినట్లు కూస్తారేంటి" అని
ఎదుటి బూర్జువాను ప్రశ్నించగల సోమయ్యలు
"మనకెందుకు గొడవలు
ఎంతైనా గొప్పోడి చేతికిందోళ్ళం" అనుకునే
బతికున్న కామయ్యలు —
వీళ్ళందర్నీ చూసి నవ్వుకునే డబ్బు
కలవాళ్ళు

ఓహ్ ! ఒకటేమిటి !
ఈ చిత్రంలో ఇవి కొన్ని ఘట్టాలే
వాటిని వర్ణించలేవు అక్షరాలు
ఏ నన్నయో, తిక్కనో, ఏ సోమనాథుడో
ఏ గురజాడో, ఏ శ్రీ శ్రీ యో, ఏ రా. వి.
శాస్త్రి)
మరో పట్టుపట్టినా వర్ణించనలవి కానిచిత్రమిది

నాగినేని భాస్కరరావు

"చూపించండి తెరువు—తొలగించండి బరువు"
"మా మీద ఆధారపడ్డ బ్రతుకులున్నాయి..."
"ఇంతకాలమూ బూట్‌పాలిష్ చేశాను నేను"
"నేను ఎం. ఓ. ఎల్ పాసయ్యా!
కానీ ఉద్యోగం మ్మొమ్మొమ్మొ!!"
"ఇంటర్వ్యూలో పెళ్ళికాలేదన్నా! రాలేదుద్యోగం"
చెప్పుకోండి గోడులు! చెప్పుకోండి
పగలనీండి ఈ సభాభవనం గోడలు! పగల్నీండి!
కదిలించండి అందరి హృదయాలు
మండించండి రాళ్లు
కళ్ళకు కట్టించండి మన ఆక్రందనలు, బాధలు
రోదనలు, వేదనలు, నివేదనలు
పదనేస్తం! పదపద నేస్తం!
యాత్రయిది! జైత్రయాత్ర యిది!
దిగ్విజయయాత్ర యిది! *
(హైదరాబాద్‌లో నిరుద్యోగుల ర్యాలీ.)

(విశాలాంధ్ర 23–9–1969)

## నాయకురాలు పాలిస్తోంది

నాయకురాలు పాలిస్తోంది
సోషలిజం కోసం
ఏడుస్తున్న పసివాడు

అందుకే
చూచి ఆనందించాల్సిన చిత్రమిది
చూడగల కండ్లుండి గుడ్డోళ్ళయిన వాళ్ళకు
ఈ చిత్రం దివ్యౌషధం
చూపు రావడం ఖాయం
చీకటి బజారులోని రసవత్తర ఘట్టాలకు
చేసిన పాపాలకు చేసే ప్రాయశ్చిత్త చిట్కాలకు
కూసిన తనకూతల్నే మర్చినట్లు తప్పించుకునే
మార్గాలకు
ఈ చిత్రం చూడండి.

మహాశయులారా!
సంవత్సరాల తరబడి ప్రదర్శింపబడుతున్న
ఈ చిత్రం చూడండి
మీకు చేతనైనంత నేర్చుకోండి
నేర్చుకొన్నది చేతనైనంత చేయండి
చేసినదాంట్లో మీరూ కొంత పాలుపంచుకోండి
ఇవేవీ చేయ(లే)కపోతే
ఏ చేంతాడుతోనో — అదీ లేకపోతే
పెళ్ళయిన కొత్తలో (అయితే)కొన్న నెక్‌టై
తోనో —
అదీ లేకపోతే — పెళ్ళాం వుంటే మెడతాడో
అదీ లేకపోతే — మీ మొలతాడో
ఉపయోగించి వురేసుకు చావండి

సామాన్యుడి నోట—
ఊకదంపు ఉపన్యాసాల
చన్ను గుడుపుతూ
నాయకురాలు పాలిస్తోంది.

కార్యాచరణల తీపిదనం లేదని
కాళ్ళతో తంతాడని
కాళ్ళను గట్టిగా ఒకచేత పట్టుకుని
ప్రణాళికల పసిమినవ్వులను
పెదాలమీద ప్రదర్శిస్తూ
అవసరమైతే—కుడి నుండి ఎడమకు మారుస్తూ
నాయకురాలు పాలిస్తోంది.

మేధావి తండ్రి
తన మేధాసంపత్తినంతా
అడ్డదారుల బుడ్డికి అంకితం చేసి
కళత్రానికి కూడుపెట్టడం మానేస్తే,
పునాదులనే పోషకాహారం లేక
నాయకురాలు చిక్కిపోతే,
పాలుతియ్యగా ఎలావుంటాయి?

ప్రజపసివాడు
చూసిచూసి కోపం వచ్చి
కొసను కసిక్కున కొరికాడు *

(చుక్కాని 6–5–1972)

సుధామ

45 [illegible]
ఇటువంటి దృశ్యాలు, మాటలు కూడా వున్నాయా
చిత్రంలో
అందుకే —
ఒక్కసారీ చిత్రం చూడండి
ఒంటరిగా ఆలోచించండి. *

(10–9–1972)

# ఎందుకలా?

ఎందుకలా గొంతు చించుకు అరుస్తావ్
న్యాయం నిదురబోయిందని
అక్రమం ఆకాశాన్నంటుతున్నదని
అధికారం కాంతా కనకాలకు దాసోహమైందని
కుళ్ళు వ్యవస్థకు కళాహృదయం అంజలి
ఘటించిందని
కంచే చేనును మేసిందని
ఇంకా ఏవేవో ఏకరువు పెడుతూ
ఎందుకలా గొంతు చించుకు అరుస్తావ్
ఎందుకలా వెర్రివాడిలా వాపోతావ్
ఎందుకలా అసమర్థుడిలా వెన్నిచ్చి పారిపోతావ్
పారిపోకు ఆగు!
ఈ అనర్థాల అభివృద్ధికి కారణం —

మేం

నాగినేని భాస్కరరావు

# కథానాయకుడి కథ

అతడు నిలువునా ఆరడుగుల పొడువు
అతడి కారు అడ్డంగా అంతకురెట్టింపు.
అతడికి చచ్చినట్టు ఉంగరాల జుట్టుంటుంది.
అతడు ఏ పరీక్ష ఫలితాల్ని చూసినా
నెంబరు అతనిదై ఫస్టునే ఉంటుంది.
అతడి హృదయ వైశాల్యం,
చుట్టుకొలత చెప్పలేనంత గొప్పవి.
అతడు అవసరార్థం బీదవాడైతే కావచ్చు కానీ
లక్షణాలు సర్వత్రా సర్వోత్తమం.
అతడికి బాధలొస్తే బ్రాందీ త్రాగే మర్చిపోతాడు
అతడికి ఆనందం వచ్చిందంటే
అతని చుట్టూబోలెడు అమ్మాయిలనూ
బుగ్గగిల్లి పలకరించేస్తాడు;
లేదా ప్రవరాఖ్యుడిలా నటించి మెప్పిస్తాడు
అతడు ఎవతెనైనా ఈడ్చుకొచ్చి
బలవంతాన తాళి కడితే
అది తప్పక వాళ్ళ తమ్ముడి కోసమో
పింతల్లి కొడుక్కోసమో చేసిన త్యాగమని నమ్మండి
అతడు బలవంతాన ఎవతెనైనా చెరచినా
ఆ తర్వాత అంతకు లక్షల ఎత్తున
కన్నీటి చుక్కలతో పశ్చాత్తాపడతాడు

సుదాను

నీవు, నీ వుపేక్షే
నీ బానిస భావమే —
ఇంకా నిన్ను నీవు నాశనం చేసుకోకు
స్వార్థం, వర్గపోరాటం, వర్ణ విభేదం, మోసం
లంచగొండితనం,
క్రౌర్యం, బరితెగిన కామం, కులతత్వం,
అసమానత్వం
ఇవన్నీ నీచుట్టూ వుండి
నిన్ను తింటున్న అసురమూక.
వీటిని ముక్కలుముక్కలుచేసి
ధర్మఖగముల కెగరేసే
సమర్థుడవు నీవే!
నీ సాటి సామాన్యులే !
నీకు తెలియని నీ శక్తిని గుర్తించు
మరి విన్పించు విజయశంఖారావం ! *

(1–8–1969)

# గర్జన

అక్రమ పాలనారణ్యంలో
మత మదపుటేనుగుల ఘీంకారాలు
మెదళ్ళు కుళ్ళిన మావటీల పరుగులు
వయసు చెల్లిన గుంటనక్కల జిత్తులు

నాగినేని భాస్కరరావు

[illegible]
[illegible]
[illegible]
అతడికి
విషంతాగినా పాటపాడి బతగ్గలిగినంత
ఆరోగ్యం వుంటుంది.
ఏదో సరదాకి మాత్రమే
ఎప్పుడయినా దెబ్బతింటుంది.
అతడికి సెక్రటరీ అంటూ అవసరమైతే
తప్పకుండా అమ్మాయినే ఉంచుకుంటాడు.
అతడి తల్లీ తండ్రీ అయితే—
తప్పకుండా మంచివారే
లేదా ఆదర్శాలకోసం, ఆశయాలకోసం
ఈయనగారు వారిని తప్పకుండా ధిక్కరిస్తారు.
అతడు ప్రేమించిన అమ్మాయిని
తప్పకుండా మరొకడెవడో ప్రేమిస్తాడు
అయితే దాని పేరుమాత్రం కామం అనాలి మనం
అతడు ఆ మరొకడిని తప్పకుండా తంతాడు
అవతలి వాడెంత బలవంతుడైనా
చచ్చినట్టు ఈయనగారికి ఓడిపోతాడు.

అతడు గుణసాగరుడు
అతడుచేసే చెడ్డపనులన్నీ కూడా ఆసముద్రంపాలేను
అతడెవరు?

సుధామ

[illegible]
[illegible]
[illegible]

ఫ్యూడల్ వ్యవస్థకు
దెబ్బ తగలకుండా ఉండేందుకే ఈ మతకవచం
మతం పేరుచెప్పి మనస్సుపై దెబ్బకొట్టి
బూర్జువా బురఖా కప్పడానికి—
సమాజంలోని అసమానత్వాన్ని
యువరక్తంలోకి ఎక్కించడానికి —
సంప్రదాయం పేరుతో సన్నకారు జీవితాలకు
చంపిన వ్యక్తిత్వాలకు దిష్టిబొమ్మల నివ్వడానికి —
సమసమాజవ్యవస్థ నిర్మాణ పోరాటాన్ని
వెన్నుపోటు పొడవడానికి సిద్ధపడేట్లు
మధ్యతరగతి ప్రలోభజీవితాలను
ఆచారం పేరుజెప్పి బుజ్జగించడానికి —
తమ ఫ్యూడల్ వ్యవస్థ
చెక్కుచెదరని అద్దాలమేడగా వుండేందుకు
ఈ మతోన్మాద, సంప్రదాయ,
ఆచార్యప్రవక్తలు, ప్రచారకులు.

ఈ మత మదపుటేన్గుల ఘీంకారాలకు —
మెదళ్ళు విదల్చిన
ప్రగతివాద సింగాల గర్జనలు.

మేం

నాగినేని భాస్కరరావు

వేరేదైనా కావచ్చు
రాజాయో శేఖరమో ఏదైనా కావచ్చు.

అతడు రచయిత్రీ మానసవ్యభిచార పుత్రుడు
ఆవిడ తన ఊహాల రెక్కలు విప్పుకొని
పొదిగిన గుడ్డు.
అతడు చిత్రాలయ ప్రాంగణాన దేవుడు
తాను డబ్బు చుట్టూ తిరుగుతూ
తన చుట్టూ డబ్బున్న వాళ్ళనూ
తిప్పించుకో గల్గినవాడు.
అతడు—వేలాది యువతీలలామ పాఠకులకు
హృదయ భావనల్లో ఏకైక భర్త.
అతడినే హృదయాన దాచుకుని
అతడివలనే జీవితాన్ని అందంగా ఊహించుకుని
వాస్తవంలో ఎదురుదెబ్బతిని
ఊహకు, వాస్తవానికి రాజీ కుదరక తపించే
ఆ యువతీలలామలందరికీ
అసంతృప్తిని, నిరాశను
బిడ్డలుగా ప్రసాదించే ప్రియుడు.
వివేచనలేని ఆలోచనా జ్ఞానశూన్యులైన యువకులకు
ఏకైక ఆరాధ్య పురుషుడు.
తామంతా అతనికి ప్రతినిధులమూ,
ప్రతిబింబాలమూ కావాలనుకునే కోర్కెను



మత మదపుటేన్గుల
మత, సంప్రదాయ, ఆచార
ఆభరణాలచేత కప్పబడ్డ
ఫ్యూడల్ వ్యవస్థ కుంభస్థలాలను పగులగొట్టడాని
శాస్త్రీయ, మానవతావాద దృక్పథ
పంజాలు విప్పిదుమికే
ఎర్రబారిన ముఖాలతో ప్రగతిశీల పంచాస్యములు

గుంటనక్కల జిత్తులకు నిజానిజాల కత్తులు
అర్జనజీవుల అవకాశవాదాల సంహారం

ఆకలి కోరలు పెరికి
ఆర్థిక సమానత సృష్టిజరిగి
మతవాద శక్తులు నశించేరోజు
రావడం నిజం ! నిజం ! *

(29–8–1972)

# బ్రతుకు బొంగరం

బ్రతుకు బొంగరం
గిరగిర తిరుగుతోంది
గతపు పగిలిన రాళ్ళనువీడి
వర్తమానపు గతుకుల నేలమీద.
అంతుపట్టని

వాటిలో రేకెత్తించిన వాడు.
విలాపాలకూ, విపరీత కార్యాలకు వాటిని మళ్ళించి
కార్యశీలతెరుగని పౌరులుగా
క్రియాత్మక ఆచరణనెరుగని భీరులుగా
వారినితయారుచేస్తున్న వంచకుడు.
యువతరానికో మత్తుమందుగాడు.
కాల్పనిక సాహిత్యపీఠాధిపతియై
ప్రయోజనవంతమైన సాహిత్యాన్ని
పక్కదారులు పట్టిస్తున్న వాడు.
సాహిత్య ప్రపంచంనుండి
అతడి ప్రభావం వైదొలగుతేనేకాని
నవోదయం లేదు.
అతని అస్తమయ వార్తకోసం
కథానాయకుడి కథముగింపుకోసం
ఎదురు చూస్తూండండి.
విలక్షణమైన, మహోన్నతమైన
కొత్తశకం ప్రారంభం కానుందని
వార్తరాగానే విశ్వసించండి.

* (23–9–1974)

## నగ్నత్వం

పతితగా మారిన తర్వాతైనా
ఆడది
పాత చేయూత్ని వేటను
తప్పించుకోవాలి –
లోకుల లాలేలను,
అహం సంకెళ్ళను
తప్పించుకోవాలి –
ఇజాల నిజాల నెరిగినా
ప్రజాభుజాల స్వారీచేస్తూ
సజావుగా మజాచేసే
అధికార జాతకుల
కాళ్ళమీద కసికసిగా
గుచ్చుకు పోవాలని –
తగులొ్కన్న బూర్జువాబూజును,
ఎదురొ్కన్న మొహమాటం గాలులను
తనవడిలో విసరేయాలని –
బ్రతుకు బొంగరం
గిరగిర తిరుగుతోంది.
ఆగకముందే
అలసి పోకముందే
అధర్మం పాదాలను
చీల్చేయాలని –
ఉబికిన శోణిత ధారలను
చతికిలబడ్డ బ్రతుకులపై
చిలికి లేవనెత్తాలని –

నిర్లజ్జగా
తన ఒక్కొక్క ముసుగునూ
శరీరాన్నుండి తొలగించి
నగ్నం కాగలదు;
వెలుగు వెలది
ఒక్కొక్క తమస్సు పొరనూ
వొలుచుకుని
తెల్లగా నగ్నంగా
లోకంమీద వేడి వెదజల్లినట్లు.
కానీ–
ఒక్కొక్క నల్లముసుగునూ కప్పుకుంటూ
చీకటిగాడు
రాజ్యంచేసినట్లు
పతితుడవుతున్నకొద్దీ
మగవాడు
నిర్లజ్జగా
కొత్తముసుగులు తొడుక్కుంటూంటాడు*

(4–9–74)

## ప్రైస్ స్పైరల్ అను ధరలో ధరవరలు

అంగట్లోకెడితే ఆకాశమూ
ఆకాశంలోకి చూస్తే అంగడీ కనిపిస్తున్నాయి.

సుధామ



ఆ బ్రతుకులను
సుఖజీవనం గుండెకు హత్తాలని–
వర్తమాన జీవితంనుండే
అరాలను వెతుక్కుంటూ
భవిష్యత్తులో బంగారు బాటలను,
అంతరాల దొంతరలు లేని
ఆనంద నిలయాలను గీయాలని
బ్రతుకు బొంగరం
గిరగిర తిరుగుతోంది *

(27–1–1972)

## శస్త్రి ప్రయోగం

ఇది నరకం
ఛీ !
అదిగో స్వర్గం
రా !
ప్రజా శోషల ఇజానికి
సోషలిజం గ్లూకోజు ఇంజక్షన్లు!?
ఇరవై ఆరేళ్ళ అనుభవం
...ఇంకా ఆశ చావలేదూ ?
ఇవన్నీ కాగితం కబుర్లని ఇంకా నమ్మలేవూ ?
ఇంకా చేతులు ముడుచుకూర్చోకు

వేం

నాగినేని భాస్కరరావు

మబ్బుతేరులూ, ఇంద్రధనువులూ బదులు
'ఇంతింతై, ధరలింతై
మరియు నభోవీధిపై తామంతై...' అన్నట్లు
ధరలు పెంచుకున్న దర్పాలు కనిపిస్తున్నాయి,
వాని విరాట్ స్వరూపాలు కనిపిస్తున్నాయి.

మొన్నటిదాకా
సూర్యుడినీ, చంద్రుడినీ త్రాసుపళ్ళేలుగా చేసి
నక్షత్రాలనన్నీ తూనికరాళ్ళుగా మార్చేసినా
గుప్పెడు వర్షపు మబ్బులూ తూగాయి కావు.
గుక్కెడు మంచినీళ్ళయినా
అందరికీ దక్కాయి కావు.

ఇప్పుడయినా
పండిన పంటంతా—రైతుకీ దక్కనీయక
ఇటు ప్రజలకీ దక్కనీయక
భూమిలోనే పాతేస్తున్నారు ప్రబుద్ధులు
పంపిణీల సంగతి దేవుడెరుగుకానీ
నిల్వల్లోనే నిరుపయోగం చేస్తున్నారు లుబ్ధులు.

జీతాల కెదురుచూసే జీవితాలకు
నిరభ్యంతరంగా 'కైమీజ్ మనీ'యే
ఒక్కపూట అలస్యమైనా మరి
జీవితావసర వస్తువులధర ఔతుంది హెవీయే.

సుధామ

51 నీవు ఒళ్లు విరిస్తే చైతన్యం
అవకాశం వస్తుంది తప్పకుండా
అందిన శస్త్రాన్ని ప్రయోగించు
ఇక భవితవ్యం నీదే ! *(18–9–1974)

# గురువిందలు

ఇదా నాదేశం ?
ఇక్కడ
హింస అహింస కండలు కొరుకుతుంది
అవిద్య విద్యను శాసిస్తుంది.
అవివేకం వివేకాన్ని పాలిస్తుంది.
ఇక్కడే
స్వార్థం త్యాగాన్ని హత్యచేసింది
సోమరితనం నాగరికతైంది
వంచన ప్రజ పంచకు చేరింది
ఇక్కడ
జనాభా పెరిగింది, జబ్బులు పెరిగాయి
ధనవంతులు పెరిగారు, బీదవాళ్లు పెరిగారు
విదేశాల అప్పులు పెరిగాయి, ధరలు పెరిగాయి
దళారీలు పెరిగారు, దోపిడీలు పెరిగాయి
దాస్యం పెరిగింది, దాసోహం పెరిగింది —
పెరుగుదల — అంతా పెరుగుదల
ఇక్కడ

మేం

నాగినేని భాస్కరరావు

అసలే కవి పేదవాడట!
ఆపై ధరలు పెరిగితే ఏం చేస్తాడట?
మూడు పూటలా పస్తుంటాడట
లేదా—కసితో ఆకలి కవిత్వం వ్రాస్తాడట

జీతాలు పెరుగుతున్నాయని వార్త వినిపిస్తేచాలు
ధరలు పెరగడానికుంది బోలెడంత వీలు
ఎవడో గొర్రెతోక పెరిగిందనగానే
'ఇక హనుమంతుడూ తోక పెంచాలి'
అనేలాంటివి ఆ లక్షణాలు.

అసలుకు నకళ్ళు కలిపి తయారించడంలో
వర్తక శ్రేష్ఠులు సాధించే సమైక్యత
అసలివ్వాల్సిన కోటాకే ఎగనామాలెట్టి
అసలువాడికే డబుల్ రేట్ కిచ్చే చతురత...
అయ్యో అధికత!
సామాన్యుడి దైనందిన వెత!

వచ్చే జీతండబ్బులు పెట్టుకునే జేబుల్లోనే
వచ్చిన జీతండబ్బులకు వచ్చిన
రేషన్ బియ్యం, చక్కెరా నిండునే!
కొట్లో సరుకులుండేవి గోనెసంచుల్లోనే
అయినా రేషన్ పుణ్యంతో దక్కేది
సరిపోతుంది కేవలం రెండు జేబుల్లోనే!

సుధామ

గతంలో పాలించిన మతం మిగిల్చిన
పాపాల కూటాలు ముసురుకున్నాయి
అట్టడుగు ప్రజానీకాన్ని యింకా అణుస్తున్నాయి.
ఇక్కడ
అంతా అసమానత. అంతా అసహ్యం.
ఇక్కడే
వర్షించని మేఘాల్లాంటి నాయకులున్నారు
దేశాన్ని పంచుకొని పీడిస్తున్న వాళ్ళున్నారు
ప్రజాక్షేమానికి కంకణం కట్టుకొన్నామని
చెప్పుతున్న పార్టీలున్నాయి.
జాతిని వెనక్కు నడిపేవాళ్ళున్నారు
దివాళాకోరు విదేశాంగ విధానంవుంది
దేశం పాడైపోయిందని వాపోయేవాళ్ళున్నారు
నిద్రించే యువకులున్నారు
పెట్టుబడిదారుల వ్యవస్థవుంది.
ఇన్నివున్న ఈ దేశంలోనే —
సమసమాజ నిర్మాణానికి సమరం జరుగుతున్నది.
చైతన్యం గల మేధావి వర్గంవుంది
హేతువాద, సామ్యవాద నవతరం వుంది
''శ్రమించడం ఒకరైతే
విశ్రమించడం మరొకరు కారాదని''
సమసమాజ స్థాపనకై సాయుధ పోరాటం
జరుగుతున్నది.

మేం

నాగినేని భాస్కరరావు

నిన్నటిధర నేడుదయానికుండదు
ఉదయం ధర సాయంత్రానికే పడదు
వాడడగిన ధర మనకు పరిపడదూ,—
సరకు మాత్రం ననేమీ యిక దొరకదు

పాతాళం గోడౌన్స్‌లో దాచింది దాగగా
మిగిలిందిమటుకు లభిస్తుందా తేరగా
బ్లాక్‌లో తప్ప దొరకదేదీ సరిగా
షావుకారు చేసేది పూర్తిగా మోసం దగా.

'ఏమయ్యా ఇదేం అన్యాయం' అంటే
'ఇదే మా న్యాయం — తీసుకో ఇష్టంవుంటే
వచ్చిన దారినే దయచేయ్ లేకుంటే'
అని వాడంటే—
తూర్పుదిక్కుకే దణ్ణంపెట్టాలి.
ఆ టైములో దిక్కులు గుర్తుండిచావాలి
లేదా — మనం నమస్కరించినదిక్కే
తూర్పుగా జమకట్టాలి.

రష్యాతాకెట్లు చంద్రమండలాన్ని వేదబూనుకుని
మధ్యలో భారతదేశపు ధరలనుఢీకొని
కూలిపోయాయని
ఓ తాజావార్త.
('జోకుస్మి' అనుకునేవాని
ఖర్మకెవరు కర్త !)



అబ్బబ్బ! ఏంపార్టీలు? ఏంనాయకులు? ఏంప్రజలు?
ఆ పార్టీ, ఈ పార్టీ — ప్రతిపార్టీ
ఈ నాయకుడు, ఆ నాయకుడు—ప్రతినాయకుడూ
అన్నీ, అందరూ
దేశాభివృద్ధికి క. కణ బద్ధం (ట).
'దేశమే గతి బాగుపడునోయ్ ?' అంటే
'దేశమీగతి బాగుపడునని' తమ ప్రణాళికలు
చెప్పేవారే.

కాని—ఎన్నెన్నిట్లలోనో వ్యతిరేకులు —
ఒక్క విషయంలో ఒక్కటే,
నిజాని కందరూ గురువిందలే.
దేశానికి, జాతికి
తెలిసో, తెలియకో నష్టం కలిగిస్తూ —
ఆత్మవంచనను పెంచుకుంటూ —
'జాతీయతా దృక్పథాన్ని' మరచినవారే
జాతీయత దర్పణంలో మొహం చూసుకోవడం
మానేసిన వారే. *

(18–9–1973)

# కవికుమారుడి ఆత్మహత్య

మొదట్లో వుబలాటంకొద్దీ
కీర్తి కండూతి కొద్దీ

'దేనిధరలు పెరిగాయోయ్' అను ప్రశ్నకు
మానవప్రాణం తప్ప
ప్రతిదీ ఒక నిదర్శనం.
'దొరకనివేమిటోయ్' అను ప్రశ్నకు
వేదనతప్ప ప్రతిదీ ఒక ప్రదర్శనం.

ఈ అవకతవకధరలు
సరుకులకే కాదు
ఇంకా ఎన్నింటికో అంటాయి
విలువలు అడుగంటాయి.

ధర పెరిగింది
వెలుగుకన్నా చీకటిధర పెరిగింది
న్యాయాన్ని నిద్రపుచ్చి
అవినీతి ధరపెరిగింది

చమత్కృతులకే చంక[illegible]సిన శ్రోతలచే
కవులకవిత్వాలు తప్పట్ల పాలయ్యాయని
కవితాంశమాత్రం ఎదలకంటకుండానే
శ్రోతలంతా
కల్తీసరుకుకన్న మిన్నగా జాగ్రత్తపడ్డారని
ఓ నిసలుకవి వాపోయాడు,
ఎదవిప్పి కవిత చెప్పబోయాడు.
హెవీ ప్రైసెస్‌నైనా భరిస్తాంగానీ

సుధామ

అచ్చు పిచ్చికొద్దీ
పంచరత్నం పద్యాలు
పంచకళ్యాణి గేయాలు
పండుగలకు పది శీర్షికల వచనకవిత్వం
రాసేసి —
కవిసమ్మేళనాల్లో
సాహితీ సభల్లో
చదివి,
పత్రికల్లో ప్రచురించి,
ఆకాశవాణిలో
వాళ్ళ ఇష్టం వచ్చిన పద్ధతిలో ప్రసారంచేసి,
ఆ తరువాత
తన తప్పిదాన్ని తెలుసుకొని
కీర్తి కండూతి చెంపలు వాయించి
అచ్చు పిచ్చి చెవులుపిండి
తన కవితాప్రభకు తగిలిన గాయాలకు
పశ్చాత్తాపం నర్సింగ్ హోమ్‌లో
వివేకం వైద్యుడితో వైద్యం చేయించి
హృదయం నర్సుతో సపర్యలు చేయించి,
కోలుకొన్నాక —
వాస్తవం పాఠశాలల్లో
హేతువు గురువువద్ద
శాస్త్రీయత సహాధ్యాయునితో

మేం

నాగినేని భాస్కరరావు

నీ పొయ్‌ట్రీపీసెస్ మాత్రం భరించలేమని
శ్రోతలు లేచి చక్కాపోయారు
వర్తమానాన్ని, మా స్థితిగతుల్ని వదలి
నీ ప్రేయసి నీలి ముంగురుల్లోకో
ఆమె ధమ్మిల్లాలలోకో
లేక — క్షేమం లేని ముంతుతరాలకనో నీవు వ్రాసిన
నీ పొయట్రీ-పీసెస్ మాత్రం భరించలేమని
శ్రోతలు లేచి చక్కాపోయారు.
'పెరుగుట విరుగుటకొరకే' అన్నది
నిజంగానే ఉన్నది. అయితే అది—
'ధరపెరుగుట సామాన్యుడి నడ్డివిరుగుటకొరకే'ఐనది.
దీనికి మరో పాఠాంతరమున్నది!—
'పెరుగుట తరుగుటకొరకే' అన్నది —
'ధరపెరుగుట సరుకుతరుగుటకొరకే' అను అర్థమది.

అయినా ఏమైనా—ఓ ఎన్జీవోపైనా—
రూపాయలూ పైసల్లోబదులు
బియ్యమూ పప్పులుగా, చక్కెరా చింతపండుగా
జీతాలిస్తే బాగుంటుందని సూచించాడాయన.

ఇలా కతలూ, వెతలకేం ఎన్నయినా వుంటాయి
ప్రైస్‌స్పైరల్‌లానే ఎంతయినాఎదిగిపోతుంటాయి.

పరిష్కారమార్గాలకు ప్రతి ఒకరూ యోచించాలి
ప్రతిపక్షులు నెదిరించుటకై ప్రతిపిడికిలీ పైకి లేవాలి



సకల విద్యలూ నేర్చుకొని
తన మౌఢ్యాలను వదలిపెట్టి
బ్రతుకులో 'రాజీ'ని ప్రక్కకు నెట్టాలనుకొని
మొహమాటాలకు స్వస్తిచెప్పి
సెంటిమెంట్లకు దూరంగా తొలగి
యుద్ధాలతో రక్తసిక్తమైన చరిత్ర పుటలు త్రిప్పేసి
శాంతి గేయాల ప్రకరణాన్ని వ్రాసి,
ధరిత్రినంతా సౌభ్రాత్రం, సౌమనస్యాలతో
నింపాలని,

కవిగా, కార్యకర్తగా వుద్యమించాలనుకొని —
సానబట్టిన వజ్రంలా
పదునుపెట్టిన ఖడ్గంలా
కడిగిన ముత్యంలా
వికసించిన ప్రతిభతో —
లోకంలోకి
కొత్త జవంతో, ఊహాలతో
తిరిగి అడుగెట్టిన కవి కుమారుడు —

నికృష్టజీవుల్ని ఎముకలు బయటపడేలా
ఇనుములాంటి తమ ముక్కులతో
పొడిచి, పొడిచి ఆనందిస్తున్న కొన్ని రాబందుల్ని
మనస్సు ధనస్సుకు ధైర్యం వింటి నారిని బిగించి
ఆలోచన వ్యూహంలో

ధరలో అధరాలకూ ధరకట్టే రోజులు పోవాలి
కవిలో కేవల భావదారిద్ర్యమూ తొలగిపోవాలి
కలలూ,కాంతులూ కాకుండా ఉనికీ, మనికీ బ్రతకాలి.

ప్రస్తుతానికిసరుకులూ, ధరలూ భేటీపడితే
సామాన్యుడు స్తిమితం పడితే
కడుపూ, గుండే రెండూ నిండును
హేమశకటమై బ్రతుకు సాగును.
అకడెకడో సూపర్ బజార్ లో
చొచ్చుకువెళ్ళిన చైతన్యకిరణంవంటి
గాంధీపుట్టినదేశంలో అట్టడుగున మూలల్లో
బందీపడిన విప్లవలహరి వంటి ప్రేరణలు—
చీకట్లో దీపాలు పెడితే, అవినీతి తల తెగగొడితే
వెలుగుధర తెలుస్తుంది, న్యాయం ధర నిలుస్తుంది.
ధరలోధరవరలను పరిధుల్లో బంధిస్తే
సామాన్యుడిజీవితంలో చెరగనిదరహాసం వెలుస్తుంది.

*(స్రవంతి డిసెంబర్ '73)

# ఈ దీపం వెలుగదు ... జ్వలిస్తుంది !

'సూర్యుడిని పిడికిట్లో పట్టుకుని
నా గుండెమీద వేలసార్లు రుద్దుకుంటున్నాను
మనసు చల్లారడంలేదు.
చచ్చిపోతున్న జాతిని, జాతీయతను చూస్తూ

కలం పొదినుండి ప్రతిఘటనాశరాలు
ప్రయోగించి
చంపుదామనుకొన్న కవి కుమారుడు —
వేల సంవత్సరాల క్రితం
సమూహ జీవనం పెంపుదలకు
ఏర్పరచుకున్న ఇళ్లను గుళ్ళుగా మార్చి —
తమ కుట్రలోని విభాగాని కొకరు చొప్పున
దేవుళ్లను సృష్టించి
ఆ దేవుళ్లను గుళ్ళలోవుంచి —
ఆ గుళ్ళకు మత ప్రహరీలు కట్టి
వర్ణాలు, వర్గాలు పుట్టించి
సామ, దాన, భేద, దండోపాయాలతో
వందల సంవత్సరాలుగా అమాయక ప్రజల్ని
మోసగించి
శ్రామికులపై సోమరులు సాగిస్తున్న పాలనను
రక్షిస్తూ —
ఆహారం సంగతి మరచి
అణుబాంబులు ప్రయోగిస్తున్న గడ్డమీద
సమైక్యతంటూ అనైక్యతను పెంచుతున్న
పరిపాలనలో
క్షుద్బాధలు పడీపడీ
రెండువందల ఎనభై రోజులూ అతి జాగ్రత్తగా,
ప్రేమగా

సుధామ

మేం

నాగినేనిభాస్కరరావు

పేరుకుంటున్న కుష్ఠును, నికృష్టతనూ పరికిస్తూ
ఈ భూమండలంపై ప్రజ్వరిల్లుతున్నాయి
నాలో మంటలు! మంటలు! మండిపోతోంది మనస్సు.
విషాదవిషణ్ణతలపై కూర్చుని
సానుభూతిగొడ్డళ్ళతో తమనితాము నరుక్కుంటూ,
బ్రతకడం తెలుసుకుంటున్నామనుకుంటున్న వెధవలు
గుడిసెలో మంచాలు ఏడుస్తున్నప్పుడు
పాంసుపటాలాన్ని మరింత వాని కడుపున కొట్టి
అవినీతి శునకాలతో కలుస్తూ
రమ్యానంద సామ్రాజ్యాన్ని—పదవిమీద కూచుని
పెదవులమీంచి కురిసే వర్షంలోనానుతూ,
నిర్మించుకుంటూ, బ్రతుకుతున్న దున్నపోతులు.
సామాన్యుడు—ధనికుడు—దరిద్రులు ఎవర్ని చూసినా
కోటిగొంతుకల్లోంచి ఒక్కటే ఆశ-నిరాశ;
ఎక్కడ కాంచినా.

నన్నయ్యలనాటి, చిన్నయ్యలనాటి—
ఇంకా తరతరాలనాటి, పనికిరాని, ప్రయోజనంలేని
మూఢ ఆచారాల, ఛాందస సాంప్రదాయాల
వ్రణాలు,జాడ్యాలు మానడంలేదు ఈజాతిశరీరంపై.
అందుకే అంతా అనారోగ్యపు జిడ్డోడుతున్న
నిస్తేజపు బలహీన ముఖాలే.
ఇంకా ఇంకా—'అధర కిసలయంబునకు
దశనరత్నాంకురజ్యోత్స్న కుసుమ స్తబకంబుగా

మధామ



కడుపులో పెంచి –
ఆ తరవాత
లోకంలో వుంచిన తన రక్తాన్ని –
తన స్త్రీత్వానికి సార్థకత చేకూర్చిన తన నెత్తురు
గుడ్డును

తనే –
ఘోరంగా –
రాక్షసంగా–
కాల్చి –
తన ఆకలికి నంజుపెట్టిన తల్లి స్థితిని
ఆ స్థితిని సృష్టించిన పరిస్థితిని
విని –
కని –
రోదించిన హృదయంతో
స్తంభించిన మేధతో
స్థాణువులా
ముందుకు సాగని కలం పట్టుకొన్న కవి
కుమారుడు –

పుస్తకాల్లో చదివిన జీవితానికి
సిద్ధాంతాల్లో వూహించుకునే జీవితానికి
వాస్తవంగా అనుభవిస్తున్న జీవితానికి
పొత్తు కుదరక –
దరిద్రంలో పుట్టి

మేం

నాగినేని భాస్కరరావు

కోలాహల కరంభిత పంచమరాగ ప్రపంచంబునకు
మించుజూపు కంఠస్వరాల' చండాలకన్యల
ప్రేయసీ మెల్లకన్ను శృంగారాల్లోంచి;
కబంధ కౌగిళ్ళలోంచి
'అభ్యుదయం' అని కేకేస్తున్న కవికుమారుళ్ళు !
ఇంకా చూడు—
చెల్లీ అనే పిలుపులతో అన్నల విషపన్నగాలు
లీ కింద లా వత్తులు తీసి భ్రష్టుపరుస్తూండగా
కన్యలుగా వుండగానే
కుంతీమతల్లులు పోసుకుంటున్న పురుళ్ళు.

ఇంకా — పెద్ద గద్దెకింద
దాని పదవీ పెదవుల్లోంచి రాలిన
తలాతోకా లేని కంపు ఉపన్యాస తుంపరలను
సెంటులా తలకి రాసుకుని మెదడుకెక్కించుకుని
ప్రజలకు హితబోధచేస్తున్న నాయకమ్మన్యులు.

ఇంకా...ఇంకా...
మహాత్ములెందరో, వారిపేరుతో మరికొందరెందరో
జల్లిన మత్తుమందుల్లోంచి తేరుకోలేక —
తేరుకున్నా నవతను వంటపట్టించుకోలేక —
రగులుతున్న ఆవేశాన్ని అర్థంచేసుకోలేక —
ప్రక్క జనానికో, జైలుఖానాలకో భయపడుతూ—
జుగుప్సపేరుతో దూరంగా జారిపోతూ —
ఇంకా కూపస్థమండూకాల్లా
సుధామ

దరిద్రంలో నే పుట్టి
దరిద్రులకోసం కవిత్వం వ్రాస్తూ
దరిద్రంలో మ్రగ్గిపోతూ —
ఆ దరిద్రం మూలంగా
వ్యక్తిగా ఒక రకంగా
సమిష్టిగా మరొక రకంగా
జీవిస్తూ
రోజూ తను చేసుకునే ఆత్మవంచనను
భరింపలేని కవి కుమారుడు —
తాను చిత్రించుకున్న జీవితాన్ని అందుకోలేక
సిద్ధాంతానికి, ఆచరణకు, మధ్య అగాధాన్ని
పూడ్చలేక
తన ఆశయాలను తాను పాటించని స్థితిని —
ఆ దుస్థితిని భరించి —
తన జీవితంలో రాజీ వెన్నుపోట్లకు
తన దరిద్రం కత్తిపోట్లకు
బలిచేసి
తనలోని కవిని చంపకుండా —
పంపునీళ్ళు త్రాగి
అద్దె చెల్లించని గదికి పోలేక పార్కుల్లోవుండి
ఆకలితో నిద్రరాక సతమత మైనప్పుడు,

నాగినేని భాస్కరరావు

వేంం

గెడాలు వల్లిస్తున్న మాయగారడీ మంత్రాల
చెంతనచేరి చెక్క భజనలు చేసుకుంటూ —
అస్పృశ్యతను స్పర్శిస్తూ బ్రతుకుతున్నామనుకుని
రోడ్డుప్రక్క నికృష్టంగా రోగాలతో ఛస్తూ —
అదృష్టమూ, కాలమూ, ఈశ్వరుడూ అనే
తర్కసంపర్కంతో ప్రమత్తులై,
మృత్యువులో పొర్లుతూ, ఎదగలేక—

లోలోపల పీకుతున్నా తిరుగుబాటును పొదగలేక —
ఆ ప్రసవవేదనను అణచుకుంటూ,
నిరాశల హోర్లిక్సులు తాగుతూ, అంతగా అయితే
బిడ్డపుట్టకుండా ఎబార్షన్స్ చేయించుకుంటూ —
హీనంగా — బ్రతుకు పేరుమీద
స్వసమాధులు నిర్మించుకుంటున్న వాళ్ళు.

అహో ! వీళ్ళు...వీళ్ళు...వీ...ళ్ళు!
జాతి...జాతి...ఈ జాతిరీతి! ! ......!
ఇంక భరించలేను భరించలేను
చూస్తూచూస్తూ సహించలేను
ఈ చక్రంలో పడిపోయి, ఈ వెల్లువలో కలిసిపోయి
సాగిపోలేను.
ఈ బెరుకు బెరుకుతనాన్ని నరికి
కొరడాలు ఝుళిపించి, విద్యుద్ఘాతాలు మేళవించి
ఈ జగతిని జాగృతంచేసితీరుతాను.

బయటకొచ్చిన తనలోని కవిని —
కొండల్లో, కోనల్లో ప్రతిధ్వనించిన తనలోనికవిని—
మరో ప్రపంచ నిర్మాణంలో పాలు పంచుకొన్న
తనలోని కవిని —

తనలో వెలుగుతున్న ఈ రవిని
లోకానికి వుంచేసి —
తాను మాత్రం —
ఒక రాత్రి
ఇంటి యజమాని నిద్రిస్తున్న వేళ
దొంగలా తాను అద్దె చెల్లించని అద్దెగదిలో దూరి
కవిత్వం పిచ్చివున్న డాక్టరు మిత్రుని వద్ద
అప్పుడప్పుడూ సేకరించి దాచుకున్న
నిద్ర మాత్రలు తీసికొని
మింగేసి —
చీకటిలో
వొంటరిగా
అప్పుడే మొదలైన వర్షం తుంపరలో
బయలుదేరి.........

వూరవతల
పాడుబడ్డ యింటి బయట
కండలు బలిసిన,
పదునైన కోరల జాగిలాల మధ్య—

అంతదాకా — ఒక్కడుకాదుదరిద్రుడు
మండడంచేతకాని వెధవలు వందసూర్యుళ్ళనయినా
ఈ గుండెమీద హవిస్సులో తడిపి రుద్దుకున్నా
నా మనసు చల్లారదు. ''
అంటూ విజృంభిస్తున్నాడు చూడు చూడు !
అదిగో...అదిగదిగో...కొత్తగా ఉదయిస్తున్నాడు!
వాడు...వాడు...వాడే...వాడే
నవస్వరకవి...భాస్వరకవి...విప్లవకవి !
వాడి మాటలేకాదు
చేతలూ కోటలు తగలెడతాయి
మనిషి జీవనానికి సరైన బాటలు వేస్తాయి !
ఆ మంటలను,
వాటికి కారణమైన వాని వెనుక ప్రేరణలను
అవగతం చేసుకుంటూనే బ్రతుకుట
ఆ విప్లవాన్ని ఆహ్వానిస్తేనే బ్రతుకుట
అందుకే అందుకే
ఈ దీపమే కాదు ఏ దీపమైనా
వెలుగదిక జ్వలిస్తుంది!
సహస్ర సహస్ర విప్లవాల్ని రగిలిస్తుంది. *
(నెలవంక — వార్షిక సంచిక 1969–70)

* * *

సుధామ

మొసలి కన్నీళ్ళ మధ్య
ముందు వంగి వంగి సలాములు కొట్టే
వెనుక నంగి నంగి గొంతులు విప్పే
గుంటనక్కల మధ్య—
ఆశయాన్ని రక్షించిన శూరుడిలా
మృత్యువుని జయించిన వీరుడిలా
చిరునవ్వు చెదరని కవి కుమారుడు.

ఆ ఉదయం
పత్రికల్లో పతాక శీర్షికలతో
కీ. శే. కవికుమారుడి సందేశం
''ఆశయంతో కవిత్వం వ్రాయి
దాన్ని ఆచరిస్తేనే బ్రతుకు'' *

(28_9_1974)

* * *

## మేం

నాగినేని భాస్కరరావు

# ఇది చదివాక . . .

'నేను కవిని, నిరంకుశుడ్ని, నా యిష్టం వచ్చినట్టు రాస్తాను' అన్నవాడి మాటల్లో ఆత్మ విశ్వాసం కన్న అహంకారమే ఎక్కువ. అటువంటి వాడ్ని కవిత్వంతో పాతెయ్యాలి. 'నేను కవిని, స్వతంత్రుడ్ని, నిర్భయంగా కలం కదిలిస్తాను' అన్నవాడి మాటల్లో ధైర్యం వుంది. స్థిరచిత్తం ఉంది. అటువంటివాడ్ని చెయ్యెత్తి పిలవాలి. శాసించేకలం కన్న సూచించే కలం మిన్న. ఆజ్ఞాపించే కంఠంలో అధికారం ధ్వనిస్తుంది. అడిగే కంఠంలో ఆత్మీయత పలకరిస్తుంది. ప్రేమతోనైనా శాసించడం తప్పు. కవిత్వాన్ని కొరడాచేసి ఝళిపించు. పదునైన కత్తిచేసి నిలువునా చీల్చు. గునపంచేసి గొయ్యితీసి పాతెయ్యి. కాని సింహాసనంచేసి పైకెక్కి కూచుని నిరంకుశుడ్నని చాటకు. నిరంకుశత్వం శిథిలమైపోయిన రాచరిక వ్యవస్థకు చిహ్నం. కవి నిరంకుశుడుకాడు, స్వతంత్రుడు. ఆ స్వాతంత్ర్యం అతని ఆలోచనల స్వేచ్ఛ. అధికారంతో, బలంతో ఎవరయినా ఆ స్వేచ్ఛకు ఆటంకం కల్పిస్తే ప్రతిఘటించేవాడే సరైన కవి. రచనా స్వాతంత్ర్యం వుందనిచెప్పి తన స్వంతబాధను లోకంమీదరుద్దక లోకం బాధను తనదిగా చేసుకొని కవిత్వం పలికేవాడే నిజమైన కవి.

ఇది సంధికాలం. ఆకలి యజ్ఞంలో ప్రేవులు పాముల్లా పడి ఉంగచుట్టుకుపోయి మండిపోతున్నా ప్రేయసి అధరామృతం ఒక్కటే ప్రాణాలు నిలిపేదని పాటలు పాడుకునే కవులు, చచ్చిపోయిన వ్యవస్థల పుచ్చువిత్తనాల్ని నాటి పాదులు కట్టి నీళ్ళోసి పాతకాలపు పనికిరాని విషవృక్షాల సంతతికి ప్రాణప్రతిష్ట చేయాలనే కవులు, సంస్కృతి పేరుతో కులమతాల కాళ్ళరిగి పోతోన్న పీఠాలకు ఉక్కుఊచల కాంక్రీటు దిమ్మల స్వార్థం స్తంభాల్ని ఆధారంచేసి బహుమతులకై దేబిరించే కవులు, గబ్బిలాల్లా తలకిందులా తపస్సు చేసి తమలోకితాము చూసుకునే కవులు, తల వెంట్రుకల్నించి దొంగనోట్ల కరెన్సీదాకా నిలువుదోపిడీచేసే మట్టి దేవుళ్ళ నుంచి నానారకాల వారికీ, కావ్యాల్ని కానుకలుగా సమర్పించుకొనే కవులు యింకా యీ దేశంలో కొల్లలుకొల్లలుగా మందలు మందలుగా కవిత్వాన్ని ఏలుతోన్న కాలమిది.

ఇంతమంది తిరోగమనవాదుల మధ్య, యింతమంది ప్రగతినిరోధకుల మధ్య ముందుచూపు గల అభ్యుదయవాది అయిన ప్రజాకవి కవిత్వం పలికితే అతని కంఠాన్ని అణిచేసేందుకు అన్ని వైపుల్నించీ ప్రయత్నాలు ప్రారంభమౌతాయి. రాయాలన్న తపన, ప్రజల సమస్యలపట్ల సానుభూతి వుండడంతోనే సరిపోదు అటువంటి అడ్డంకుల్ని ఎదుర్కొనే ధైర్యం కావాలి. ఎదురు దెబ్బల్ని తట్టుకుని నిలబడగలిగే స్థైర్యం కావాలి. లేకపోతె సంస్కృతిని వెనకేసుకొచ్చి ఛాందసులూ, సంఘాన్ని కూడగట్టుకుని వినాయకులూ, రాజకీయాల పేరుతో ప్రభుత్వమూ యీ కవుల మీద ఎదురు దెబ్బతీసారు.

అసలు యీ దేశానికి శస్త్రచికిత్స జరగాలి. ఇక్కడ ఎన్నోలోపాలు జీర్ణించుకుపోయి వున్నాయి. ఇక్కడ రాజకీయ విప్లవాన్ని ఆశించేముందు సాంఘికవిప్లవం తీసుకురావాలి. సాంఘిక విప్లవాన్ని కోరే ముందు సాంస్కృతిక విప్లవం సాధించాలి. కొత్తతరం కవులే వీటిని సాధించగలరు.

మరీ ఇటీవలి కాలంలో వస్తోన్న కవులమీద యీ నమ్మకాన్ని మనం పెట్టుకోవచ్చు. సంఖ్యలో వీరు బహుతక్కువే కావచ్చు. కానీ కవిత్వంలో మాత్రం వీరికి చురుకు హెచ్చు. వెనకటితరం అభ్యుదయ కవుల మాదిరిగాకాక సిద్ధాంత ప్రతిపాదన కంటే కార్యాచరణలో వీరికి ఆసక్తి ఎక్కువ. వీరు ఒక మహా ప్రవాహంలో నిలదొక్కుకుని నిలచిన రాళ్ళు. ప్రవాహంలోపడి కొట్టుకుపోకుండా నిలదొక్కుకుని నిలిచిన రాయి చిన్నదే కావచ్చు. కాని మెల్లమెల్లగా దాని వెనుక ఎన్నో లక్షల కోట్ల యిసుక రేణువులు చేరి క్రమక్రమంగా గులక రాళ్ళనేకాక బండరాళ్ళను సైతం ఆపి మహాప్రవాహాన్ని కూడా దారి మళ్ళిస్తుంది. ఈ కవులు కూడా ముందు ముందు యీ కవితా ప్రవాహగమనాన్నే మార్చేయగలరు.

పాతుకుపోయిన వ్యవస్థ—అది ఎంత ప్రయోజనకరమైనదైనా దానిమీద జరిగే తిరుగుబాటు విధిగా సత్ఫలితాలనే యిచ్చి తీరుతుందనేది సత్యం. ఎందుకంటే మారేకాలంతోపాటు వున్నవ్యవస్థ కూడా మారుతూ పోవాల్సిందే. ఇప్పటి కవులు యీ వ్యవస్థమీద తిరుగుబాటు చేస్తున్నారు. అందుకే యీ నాటి యువకవులమీద కొండంత ఆశపెట్టుకోవచ్చు మనం.

మతంమీద, దోపిడీ వ్యవస్థమీద, శ్రామికుల రక్తాన్నిపీల్చే రాకాసి రాబందులమీద, అవినీతి పేరుకు పోయిన ప్రభుత్వ యంత్రాంగంమీద వీరిలో అధిక సంఖ్యాకులు తిరుగుబాటు చేస్తున్నారు. ముందరి తరం కవుల్లోకన్న వీరిలో ఆందోళన ఆవేదనలు ఎక్కువ. దానికి కారణం యీ తరం కవులు యిప్పటి వ్యవస్థలోని దుష్ఫలితాలను ప్రత్యక్షంగా అనుభవిస్తున్నారు. వీరికి భవిష్యత్తు ఆశాజనకంగా కనిపించడంలేదు. కళ్ళముందు అస్తవ్యస్త సమాజం. ఆ సమాజం మధ్య ఏకాకిగా అతను. అందుకే అతనిలో ఏదో చేయాలన్న తపన.

ఈ గబ్బిలంకంపు చీకటి గదుల తుప్పట్టిపోయిన తలుపుల్ని బార్లాతీసి స్వచ్ఛమైనగాలినీ, వెత్తురునీ లోపల నింపాలనీ, ఈ ఆకలి తీరని యినప్పెట్టె పెద్ద బొజ్జల అక్రమ సంపాదనల దోపిడీ దార్లను నిలువునా చీల్చి ఆ చీకటి ఐశ్వర్యాన్ని అందరికీ పంచాలనీ, శ్రమజీవుల చెమటను మంచి గంధంలా ఒంటికి పూసుకొని వాళ్ళ వెచ్చని నెత్తురుతో ఆకలి తీర్చుకొనే రాబందుల రెక్కలు విరిచికట్టాలనీ, అవినీతి గద్దెఎక్కి అధికారం గుళ్లు నింపిన తుపాకులతో విచక్షణారహితంగా ప్రజల్ని బందెల దొడ్లల్లోకి తరిమి గేట్లుమూసి భయపెట్టి పాలించే ప్రభుత్వ సింహాసనాన్ని పడగొట్టాలనీ యువకవి ధైర్యంగా కలంపట్టాడు. ఇతని ప్రయత్నానికి ప్రజలు తప్పక స్వాగతం పలుకుతారు.

అయితే సిద్ధాంతానికీ, ఆచరణకు మధ్య అగాధంలేకుండా చూసుకోవడం యువకవి కర్తవ్యం. కవికి చిత్తశుద్ధి చాలా ముఖ్యం. చిత్తశుద్ధి లేకుండా ఏం చెప్పినా ప్రజలు నమ్మరు. ఆధునిక కవికి సాహిత్యం వేరు, జీవితం వేరు కానప్పుడు చెప్పేది వేరూ, చేసేది వేరూ కాకూడదు. ఈ సంధికాలం పాదరసంలా సర్రున జారిపోవలసిందిపోయి మన్నుతిన్న జెర్రిగొడ్డులా కదల్లేక కదులుతూ వుండడానికి ప్రధాన కారణం యీ నాటి కవుల మీదా, రచయితలమీదా ప్రజలకి నమ్మకం లేకపోవడమే. సాహిత్యంలో బోధిస్తున్నది నిత్యజీవితంలో ఆచరించి చూపించలేక పోవడంవల్ల ఏ ప్రజల గురించయితే రాస్తున్నారో ఆ ప్రజల సానుభూతీ, అభిమానాలు లభించడం లేదు. ప్రజల మద్దతు కరువైన ఏ పనీ కూడా ఒక పట్టాన పూర్తికాదు. అందుకే ఒక వ్యవస్థనుంచి మరో వ్యవస్థకు జరుగుతోన్న యీ మార్పు ప్రజల మద్దతుకు దూరమై నత్తనడకలా జరుగుతోంది. మూఢాచారాల మీద విరుచుకుపడి మళ్ళీ వాటినే తూ. చా. తప్పక ఆచరించేవాళ్ళూ, ప్రతి విషయాన్నీ హేతువాదంతో ప్రశ్నిస్తూనే జాతకాలు చూపించుకుని మీనమేషాలు లెక్కించేవాళ్ళూ, ప్రభుత్వాన్ని దుయ్యబట్టి అక్కడే ఉద్యోగానికి పడిగాపులుకాసేవాళ్ళూ, కష్టజీవులకు కావ్యాలు అంకితమిచ్చి వాళ్ళ శ్రమ ఫలానికి నయాపైసలతో బేరాలు పెట్టేవాళ్ళూ కవుల్లో, రచయితల్లో వున్నంతకాలం యీ కవులు ఆశించేమార్పు సాధ్యం కాదు.

ఈ నాడు కవిత్వంలో గాలివాలు విప్లవోన్ముఖంగా వుందనిచెప్పి నమ్మకంలేకపోయినా అలా రాయకపోతే నిలబడలేమని ఆత్మవంచన చేసుకోవడం నిజమైన కవి లక్షణం కాదు. తను నమ్మినది ధైర్యంగా చెప్పగలగాలి. చెప్పినది సాధ్యమైనంత ఎక్కువగా ఆచరించి చూపాలి.

ఈ సంపుటిలోని కవులిద్దరూ గాలివాలులో కొట్టుకుపోతున్న వారుకారని వ్యక్తిగతంగా యీ మిత్రులిద్దరితో నాకుగల పరిచయాన్ని బట్టి చెప్పగలను. వీరికి నిజాయితీ వుంది. ప్రస్తుత వ్యవస్థలోని అవకతవకల్ని ఎగుడు దిగుడుల్ని కళ్ళముందు పెట్టే ప్రయత్నం చేశారేగాని చాలా మంది యువకవుల్లాగ నమ్మినా నమ్మకపోయినా సాయుధ విప్లవమే ఏకైక శరణ్యం అని ఎలుగెత్తి చాటలేదు. వీరు కోరుతోన్న విప్లవం ఏమిటో, పాఠకులే స్పష్టంగా గుర్తించగలరు.

వీరికి నా స్వాగతం.

హైదరాబాదు
1-10-1974

—శీలా వీర్రాజు

# యువభారతి పరిచయము

మనిషిలో అంతర్లీనంగా, నిక్షిప్తంగా ఉన్న ప్రతిభా పరిమళాలు పరివ్యాప్తం కాగల్గినప్పుడే అతని సృజనాత్మక శక్తికి సార్థక్యం చేకూరుతుంది. సమాజంలో సౌందర్యం, సౌజన్యం, పెంపొందడానికి అనువైన వాతావరణం ఏర్పడుతుంది. పరస్పరావగాహనం జరుగుతుంది. నిర్మాణాత్మక దృక్పథాలకు ప్రాచుర్యం లభిస్తుంది. సమైక్యభావాలు కుదురుకుంటాయి.

పక్షానికి ఒకమారు శ్రీకృష్ణదేవరాయ ఆంధ్రభాషానిలయంలో సాహిత్య సమావేశాలను ఏర్పరచి, యువభారతి తన సభ్యులకు సక్రమంగా ఆలోచించే పద్ధతిని, అందంగా, శక్తివంతంగా, అర్థవంతంగా మాట్లాడగలిగేసామర్థ్యాన్నీ, నైపుణ్యాన్నీ — ఎదుటివారి అభిప్రాయాలను సహనంతో వినే సహృదయాన్నీ, ఆలోచన రేకెత్తించి, వివేకాన్ని ఉద్దీపింప చేయగలిగే అధ్యయన శీలతనూ అలవరచేందుకు వివిధ దృక్కోణాలతో రూపొందించిన కార్యక్రమాలను నిర్వహిస్తున్నది.

యువభారతి కడచిన పదకొండేండ్లుగా సమాజంలో సామరస్యాన్ని పెంపొందించేందుకు సాహిత్యంకంటె ఇతరమైన సాత్త్విక సాధనం లేదనే విశ్వాసంతో ఇతోధిక కార్యక్రమాలను రూపొందించి కృషి చేస్తున్నది. సాధ్యమైనంత తక్కువ వెలకు, వీలైనంత ఎక్కువ మందికి ఉత్తమ సాహిత్యాన్ని అందిస్తే సాహిత్యంపట్ల ప్రజానీకానికి అనురక్తి పెరుగుతుందనే నమ్మకంతో ఇంత వరకూ ఇరవై నాలుగు ప్రచురణలు ప్రచురించి లక్ష యాభై వేలకు పైగా ప్రతులను తక్కువవెలకు తెలుగు పాఠకుల కందజేయడం జరిగింది.

భారతదేశంలో ఎక్కడున్నాసరే – యువభారతి నిర్వహిస్తున్న సాహిత్యోద్యమంలో పాలుపంచుకోగలిగేందుకు ప్రారంభింపబడిన సాహితీమిత్ర పథకంలో ఇప్పటికి 7,100కు పైగా సహృదయులు చేరారు. యువభారతి భవిష్యన్నిర్మాణంలో సహకరించేందుకు ఆరంభించబడిన శాశ్వత జీవిత సభ్యత్వ పథకాలలో భారతీ మిత్రులుగా దాదాపు 450 మంది, భారతీ భూషణులుగా 50 మంది చేరారు.

ఉడుతా భక్తితో మేము చేస్తున్న భాషాసేవకు అండదండలుగా నిలిచింది ప్రజలు. వారి సౌహార్ద్రం, భాషాప్రియత్వం, ఇవే మా పెట్టుబడి. మా తపస్సు ఫలించి తెలుగు దేశంలో అధ్యయన శీలతా, సౌజన్యం పెంపొందాలని ఆకాంక్షిస్తున్నాం.

ఇరివెంటి కృష్ణమూర్తి
అధ్యక్షులు

6 .10.1974

# మేం

సుధామ
నాగినేని భాస్కరరావు

